Epaper : Pallevelugu Epaper Stand



పల్లె ప్రగతి.. ప్రజావెలుగే లక్ష్యం..

# పల్లెవెలుగు

తెలుగు దిన పత్రిక



శుక్రవారం , 26 ఫిబ్రవరి, 2021

సంపుటి : 8 | సంచిక : 278 | పేజీలు : 8 | వెల : రూ.4/-

Printed and Published From : Kurnool, Vijayawada, Anantapur, Tirupathi, Nellore, Kadapa



## అంపైర్ నిర్ణయాలతో అసహనం..!

బుధవారం ప్రారంభమైన పింక్‌బాల్ టెస్టులో

గెలవడానికి తమకు అవకాశలున్నాయని

తమకు వ్యతిరేకంగా వచ్చాయని క్రాలే

ఇంగ్లాండ్ ఓపెనర్ క్రాలే ...మిగతా 2లో



## అమెరికాలో వీసా బ్యాన్ ఉపసంహరణ..!

ఇమ్మిగ్రేషన్ అటార్నీ కర్టిస్

అమెరికా ఏటా 55వేల మందికి గ్రీన్‌కార్డులు

ది డైవెర్సిటీ వీసా ప్రోగ్రాం

బైడెన్ కీలక నిర్ణయం ...మిగతా 2లో

# మరోసారీ...బాదుడే

- గ్యాస్ 'బండ' మరింత..భారం
- వంట గ్యాస్ సిలిండర్ ధరపై...రూ.25ల పెంపు
- వినియోగదారుల గుండెల్లో...రైళ్లు



**సిలిండర్ ధర రూ.794కు చేరింది.**

**(పల్లెవెలుగు న్యూస్‌నెట్‌వర్క్) :** పెరుగుతున్న వంట గ్యాస్ ధరలు మోత మోగిస్తున్నాయి. అడ్డూ అదుపు లేకుండా పెట్రోలు, డీజిల్ ధరలు ఒకవైపు వాహనదారులను బెంబేలెత్తిస్తోంటే.. మరోవైపు సిలిండర్ ధరలు వినియోగ దారులపై పెనుభారాన్ని మోపుతున్నాయి చమురు కంపెనీలు గురువారం వంట గ్యాస్ ధరలను పెంచాయి. తాజా పెంపుతో వంటగ్యాస్‌పై రూ.25 అదనపు భారం పడుతోంది. గ్యాస్ సిలిండర్ ధర పెరగడం ఫిబ్రవరి నెలలో మూడోసారి కావడం గమనార్హం. ఈ నెల 4న సిలిండర్‌పై రూ.25 పెంచగా.. 15న తేదీన మరో రూ.50 వడ్డించాయి. మొత్తం మూడుసార్లు సిలిండర్‌పై చమురు కంపెనీలు రూ.100 భారం మోపాయి. దీంతో ఢిల్లీలో 14.2 కిలోల గృహ వినియోగ సిలిండర్ ధర రూ.794కు చేరింది.

## పెట్రో సెగలపై ఆర్‌బీఐ సంచలన వ్యాఖ్యలు



➢డిజిటల్ కరెన్సీపై ఆర్‌బీఐ కన్ను ➢ఆర్థిక వ్యవస్థ స్థిరత్వాన్ని క్రిప్టోకరెన్సీలు ప్రభావితం చేస్తాయి : శక్తికాంత దాస్ పెరుగుతున్న పెట్రో ధరలపై ఆందోళన

➢బిట్ కాయిన్‌పై రాకేష్ ఝున్‌ఝున్‌వాలా వ్యాఖ్యలు మిగతా 2లో

# విభజించి,పాలించడం..కాంగ్రెస్..నైజం

- ప్రజలకు సీఎం నారాయణ స్వామి అబద్ధాలు చెబుతున్నారు
- భారత ప్రధాని నరేంద్ర మోదీ

**(పల్లెవెలుగు న్యూస్‌నెట్‌వర్క్) :** కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ గురువారం తీవ్ర విమర్శలు చేశారు. కేంద్రంలో మత్స్య రంగానికి ప్రాధాన్యమిచ్చేలా ప్రత్యేక శాఖ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేయడం తనకు దిగ్భ్రాంతి కలిగించిందని మోదీ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం పుదుచ్చేరి పర్యటనలో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం లాస్పేట్‌లో నిర్వహించిన సభలో మాట్లాడారు. పుదుచ్చేరిలో ఏప్రిల్, మేలో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. 'కాంగ్రెస్ నేత మత్స్య శాఖ ఏర్పాటు చేస్తానని చేసిన వ్యాఖ్యలతో నేను దిగ్భ్రాంతికి గురయ్యా. నిజమేంటంటే.. కేంద్రంలో ఆ శాఖ ఇప్పటికే ఉంది. ఎన్డీయే ప్రభుత్వం 2019లోనే ఫిషరీస్ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది' అని మోదీ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ విభజించి, పాలించు అనే విధానాల్ని అనుసరిస్తోంది. పుదుచ్చేరిలో ప్రభుత్వం పడిపోయినందుకు ప్రజలు వేడుక చేసుకుంటున్నారు. ఇక్కడి ప్రజలకు ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం లేదు. కేంద్రం నుంచి వచ్చిన నిధులను ఇక్కడి ప్రభుత్వం సద్వినియోగం చేయలేదు. తీర ప్రాంతంలోని మత్స్యకారుల కోసం చేపట్టిన పథకాలను అమలు చేయలేదు. ప్రజలకు నిజాలు చెప్పాల్సింది పోయి.. సీఎం నారాయణ స్వామి అబద్ధాలు చెబుతున్నారు' అని



మోదీ తీవ్ర విమర్శలు చేశారు. "పుదుచ్చేరిలో 2016 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన పార్టీ తమ అధిష్ఠానానికి సేవ చేసే పనిలో నిమగ్నమైంది. కాంగ్రెస్ పార్టీ వారసత్వ రాజకీయాలు చేస్తున్నందు వల్లే ప్రజలు ఆ పార్టీని తిరస్కరిస్తున్నారు. అందుకే వారు పార్లమెంటులో అధిక స్థానాలు సాధించలే కపో తున్నారు. పుదుచ్చేరిలో కోఆపరేటివ్ రంగంలో మార్పులు తెచ్చేందుకు కేంద్రం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. భాషే విద్యార్థులకు విద్యనభ్యసించడానికి మంచి పునాది. కాబట్టి దేశంలో స్థానిక భాషలోనే విద్యను అందించే దిశగా కేంద్రం కృషి చేస్తోంది. పుదుచ్చేరిని అద్భుతంగా(బెస్ట్) తీర్చిదిద్దాలని ఎన్డీయే భావిస్తోంది.



# వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థుల...ఖరారు

**(పల్లెవెలుగు,అమరావతి) :** త్వరలో జరగనున్న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు అభ్యర్థులను వైకాపా ప్రకటించింది. ఈ మేరకు సీఎం జగన్ అభ్యర్థులను ఖరారు చేశారు. అభ్యర్థుల పేర్లను వైకాపా సీనియర్ నేత, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు. ఇటీవల మృతిచెందిన తిరుపతి ఎంపీ బల్లి దుర్గాప్రసాద్, చల్లా రామకృష్ణారెడ్డి కుమారులకు అవకాశం కల్పించారు. దుర్గాప్రసాద్ కుమారుడు కల్యాణచక్రవర్తి, రామకృష్ణారెడ్డి కుమారుడు భగీరథరెడ్డిలను ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎంపిక చేశారు. వీరితో పాటు శ్రీకాకుళం జిల్లా టెక్కలి వైకాపా ఇన్‌ఛార్జ్ దువ్వాడ శ్రీనివాస్, మాజీ మంత్రి సి.రామచంద్రయ్య, హిందూపురం వైకాపా నేత మహ్మద్ ఇక్బాల్, విజయవాడకు చెందిన కరీమున్నీసాను ఎమ్మెల్సీ అభ్యర్థులుగా సీఎం ఎంపిక చేశారు.

## సోషల్‌మీడియాకు భారీ షాక్

- అమల్లోకి కొత్త నిబంధనలు
- సోషల్ మీడియాలో స్వేచ్ఛకు అడ్డుకట్ట
- ఓటీటీ ప్లాట్‌ఫాంలపై నియంత్రణ సంస్కరణలు తెచ్చిన కేంద్రం
- ఇష్టానుసార వీడియోలు ఇక కుదరదు




**పల్లెవెలుగు న్యూస్‌నెట్‌వర్క్) :** ట్విట్టర్, వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి ఇంటర్నెట్ మీడియా, సోషల్ మీడియాలో వస్తోన్న కంటెంట్‌ను నియంత్రించే వ్యూహంలో భాగంగా కేంద్రం కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. సంబంధిత చట్టాన్ని సవరించడం ద్వారా ఓటీటీ ప్లాట్‌ఫాంలపై నియంత్రణకు కేంద్రం తాజా సంస్కరణలను గురువారం ప్రకటించింది. అభ్యంతరకరమైనమార్ఫింగ్ పోస్టులను తొలగించాలని ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే పాటించాలి. లేదంటే ఆయా సదరు సంస్థలకు నోటీసులు ఇవ్వనుంది 2 లో

# డబుల్ సెంచరీ

## పృథ్వీ షా సరికొత్త రికార్డు

(పల్లెవెలుగు న్యూస్‌నెట్‌వర్క్) : విజయ్ హజారే ట్రోఫీ టోర్నమెంట్‌లో ముంబై ఓపెనర్ పృథ్వీ షా భీకర ఫామ్ కొనసాగుతోంది. ఇటీవల ఢిల్లీతో జరిగిన మ్యాచ్‌లో ఈ యువ ఆటగాడు శతకంతో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పుదుచ్చేరితో నేడు జైపూర్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో డబుల్ సెంచరీ సాధించి సరికొత్త చరిత్ర సృష్టించాడు. 152 బంతుల్లో 227 పరుగులు చేసి సంజూ శాంసన్ (212) పేరిట ఉన్న అత్యధిక వ్యక్తి గత స్కోరు రికార్డును బ్రేక్ చేశాడు. అంతేగాక లిస్టు ఏ క్రికెట్ (పురుషులు)లో ఈ ఫీట్ సాధించిన తొలి కెప్టెన్‌గా కూడా నిలిచాడు. కాగా శ్రేయస్ అయ్యర్ గైర్హాజరీలో పృథ్వీ షా ముంబై జట్టు పగ్గాలు చేపట్టాడు. ఇక విజయ్ హజారే ట్రోఫీ చరిత్రలో సచిన్ టెండుల్కర్, వీరేంద్ర సెహ్వాగ్, రోహిత్ శర్మ, కేవీ కౌశల్, యశస్వి జైస్వాల్, సంజూ శాంసన్ ద్విశతకాలు సాధించారు. కాగా గురువారం నాటి మ్యాచ్‌లో టాస్ గెలిచిన పుదుచ్చేరి ముంబైని బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. ముంబై ఆటగాళ్లలో యశస్వి జైస్వాల్ 10 పరుగులకే పెవిలియన్ చేరగా, ఆదిత్య తారే హాఫ్ సెంచరీ (56)తో ఆకట్టుకున్నాడు. 2 లో



## ఇంద్రకీలాద్రి ఈవో సురేష్ బాబు బదిలీ

- సస్పెన్షన్‌కూ..అవకాశం..?
- ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు



**(పల్లెవెలుగు,విజయవాడ) :** ఇంద్రకీలాద్రి దుర్గగుడి ఈవో సురేష్ బాబుపై బదిలీ వేటు పడింది. ఆయనపై సస్పెన్షన్ వేటు పడే అవకాశముంది. నాలుగు రోజులపాటు దుర్గగుడిలో ఏసీబీ అధికారులు సోదాలు చేసి అక్రమాలపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ప్రాథమిక నివేదిక ఆధారంగా 15 మంది ఉద్యోగులను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఏసీబీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం గత్యంతరం లేని పరిస్థితుల్లో చర్యలకు దిగింది. గత రెండేళ్లుగా జరుగుతున్న అక్రమాలకు సంబంధించి అభియోగాలు మోపుతూ మరో నివేదికను ఏసీబీ అధికారులు ప్రభుత్వానికి పంపారు. దీంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. మంత్రి వెల్లంపల్లి అనుచరుడే ఈవో సురేష్ బాబని, ఆయన హయాంలోనే అక్రమాలు జరిగాయని ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున ఆరోపణలు చేస్తున్నాయి.



♦ఎలక్ట్రిక్ స్కూటర్‌పై సచివాలయానికి దీదీ

♦పెట్రోల్ ధరల పెంపుపై నిరసన

## నిరసన గళం

**పల్లెవెలుగు,న్యూస్‌నెట్‌వర్క్):** ఆకాశానికి ఎగబాకుతున్న పెట్రోల్ ధరలకు నిరసనగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గురువారం ఎలక్ట్రిక్ స్కూటర్‌పై సచివాల యానికి చేరుకన్నారు. ...మిగతా 2లో

## అంపైర్ నిర్ణయాలతో అసహనం..!

(మొదటిపేజీ తరువాయి )

**ఇంటర్నెట్‌డెస్క్:** మొతేరా వేదికగా జరుగుతున్న మూడో టెస్టు (డే/నైట్)లో థర్డ్ అంపైర్ నిర్ణయాలు భారత్‌కు అనుకూలంగా వెళ్లడం అసహనం తెప్పిస్తుందని ఇంగ్లాండ్ ఓపెనర్ జాక్ క్రాలే అభిప్రాయపడ్డాడు. బుధవారం ప్రారంభమైన పింక్‌బాల్ టెస్టులో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 112 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ ఆట నిలిచిపోయే సమయానికి 99/3తో నిలిచింది. రోహిత్(57బి), అజింక్య రహానె(1బి) క్రీజులో ఉన్నారు. అంతకుముందు శుభ్‌మన్ గిల్(11), పుజారా(0), కోహ్లీ(27) ఔటయ్యారు. అయితే.. గిల్, రోహిత్ విషయాల్లో థర్డ్ అంపైర్ నిర్ణయాలు తమకు వ్యతిరేకంగా వచ్చాయని క్రాలే వ్యాఖ్యానించాడు. తొలుత స్టువర్ట్‌బ్రాడ్ బౌలింగ్‌లో గిల్ ఇచ్చిన క్యాచ్‌ను స్టోక్స్ అందుకున్నప్పటికీ బంతి కొద్దిగా నేలకు తాకడంతో థర్డ్ అంపైర్ నాటౌట్‌గా ఇచ్చాడు. ఇక 31వ ఓవర్‌లో లీచ్ బౌలింగ్‌లో రోహిత్ స్టంపౌట్ ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. ఈ రెండు విషయాలపై ఇంగ్లాండ్ కెప్టెన్ జోరూట్ ఆన్‌ఫీల్డ్ అంపైర్లతో కాసేపు వాగ్వాదానికి దిగాడు. రోహిత్ విషయంలో మూడో అంపైర్ రీప్లేను అన్ని కోణాల్లో చూడలేదని, అలా చూసి ఉంటే ఫలితం తమకు అనుకూలంగా వచ్చేదన్నాడు. ఈ నేపథ్యంలోనే అసహనం వ్యక్తం చేసిన క్రాలే.. ఆ నిర్ణయాలు తమకు అనుకూలంగా రావాల్సిందని చెప్పాడు. అవి తమకెంతో విలువైనవని అభిప్రాయపడ్డాడు.'మేం ఆటలో వెనుకబడ్డాం. ఇలాంటి నిర్ణయాలు విసుగు తెప్పిస్తున్నాయి. ఇలా అటు-ఇటు ఉన్న ఫలితాలు మాకు అనుకూలంగా రావాల్సి ఉంది. కానీ, పరిస్థితులు చూస్తుంటే ఒక్కటి కూడా మాకు లాభించలేదు. కొన్నిసార్లు ఇలా జరుగుతూ ఉంటాయి. ఇలాంటి నిర్ణయాలు మాకు అనుకూలంగా రాకపోతే మేం మ్యాచ్ గెలవలేం. కానీ, అవి మా చేతుల్లో లేవు. రానున్న రోజుల్లో మెరుగ్గా ఆడేందుకు ప్రయత్నిస్తాం' అని ఇంగ్లాండ్ ఓపెనర్ వివరించాడు. అలాగే ఈ మ్యాచ్ గెలవడానికి తమకు అవకాశాలున్నాయని, అది జరగాలంటే అద్భుతాలు జరగాల్సిన అవసరం లేదని చెప్పాడు. రెండోరోజు ఇంకాస్త మెరుగ్గా బౌలింగ్ చేసి టీమ్ఇండియా లీడ్‌ను వీలైనంత తగ్గిస్తామని పేర్కొన్నాడు.

## అమెరికాలో వీసా బ్యాన్ ఉపసంహారణ..!

(మొదటిపేజీ తరువాయి )

**ఇంటర్నెట్‌డెస్క్:** కరోనా వైరస్ వ్యాప్తి సమయంలో ఇబ్బందుల్లో ఉన్న అమెరికాలోని కార్మికుల అవకాశాలపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందనే కారణంతో ట్రంప్ సర్కారు వలసదారులు అమెరికాలో ప్రవేశించడాన్ని నిషేధిస్తూ తీసుకొచ్చిన ఆదేశాలను బైడెన్ నేడు ఉపసంహరించుకొన్నారు. ఇది వీసా లబ్ధిదారులను ఇబ్బంది పెట్టడంతోపాటు.. అమెరికా ఆర్థిక వ్యవస్థకు చేటు చేస్తుందని బైడెన్ వ్యాఖ్యానించారు. ఈ ఆదేశాలు అమెరికా నాగరికుల కుటుంబ సభ్యులతో కలవనీయకుండా చేస్తుందని.. దీంతో పాటు దేశానికి హాని చేస్తుందని ఆయన వివరించారు. అమెరికా సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులను వినియోగించుకోనీయకుండా చేస్తుందని తెలిపారు. అంతేకాదు 2020 సంవత్సరం వీసాలు పొందిన, పొందాలనుకున్న వారికి నష్టదాయకంగా మారిందన్నారు.ది డైవర్సిటీ వీసా ప్రోగ్రాం (గ్రీన్‌కార్డ్ లాటరీ) ప్రోగ్రామ్‌పై ట్రంప్ నిర్ణయం తీవ్ర ప్రతికూల ప్రభావం చూపింది. ఈ కార్యక్రమం కింద అమెరికా ఏటా 55వేల మందికి గ్రీన్‌కార్డులు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకొని దీనిని ప్రారంభించింది. ఇమ్మిగ్రేషన్ అటార్నీ కర్టిస్ మారిసన్ మాట్లాడుతూ బైడెన్‌ది గొప్ప నిర్ణయం అన్నారు. అసలైన పని ఇప్పుడే మొదలైందన్నారు. దాదాపు 5లక్షల అర్హులైన దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు ఇమ్మిగ్రేషన్ అధికారులు వెల్లడిస్తున్నారు. బైడెన్ నిర్ణయంతో డీవీ లాటరీ విజేతలు, వీసా దరఖాస్తు దారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## డబుల్ సెంచరీ

(మొదటిపేజీ తరువాయి )

నిరసన గళం ఇక సూర్యకుమార్ 50 బంతుల్లోనే సెంచరీ (133) పూర్తి చేసుకోగా, పృథ్వీ షా (నాటౌట్) ఐదు సిక్సర్లు, 31 ఫోర్లతో చెలరేగి ఆడటంతో ముంబై జట్టు ప్రత్యర్థికి భారీ టార్గెట్ విధించింది. 50 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 457 పరుగులు చేసి, పుదుచ్చేరికి 458 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. విజయ్ హజారే ట్రోఫీలో ఒక జట్టుకు ఇదే అత్యధిక స్కోరు.

## నిరసన గళం

(మొదటిపేజీ తరువాయి )

ఆ రాష్ట్ర మంత్రి ఫిర్హాద్ హకీమ్ స్కూటర్‌ను నడుపగా, మమతా హెల్మెట్ ధరించి వెనక సీట్లో కూర్చున్నారు. పెట్రో ధరలను నిరసిస్తూ ఫ్లకార్డును మెడలో ధరించారు. ఇప్పుడు మీ నోళ్లలో నానుతున్న అంశం?ఏది అని ప్రశ్నిస్తే..పెట్రోల్ ధరల పెరుగుదల. డీజిల్ ధరల పెరుగుదల. వంట గ్యాస్ ధరల పెరుగుదల అనే ఉంటుందన్న సమాధానాలు వినిపిస్తాయి అని ఫ్లకార్డులో రాసి ఉంది. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు పెట్రోల్ ధరల్లో ఉన్న వ్యత్యాసాన్ని గమనించివచ్చు అని మమతా పేర్కొన్నారు. మోదీ, అమిత్ షా..దేశాన్ని అమ్మేస్తున్నారని, ఇది ప్రజా వ్యతిరేక ప్రభుత్వం అని అన్నారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ స్టేడియంగా ప్రసిద్ధి చెందిన మోటెరా స్టేడియానికి మోదీ పేరు పెట్టడాన్ని ఆమె తీవ్రంగా విమర్శించారు.కాగా గత కొన్ని రోజులుగా పెట్రోల్, డిజిల్ ధరలు గణనీయంగా పెరిగిన సంగతి తెలిసిందే. రెండు రోజుల స్వల్ప విరామం తరువాత తాజాగా రికార్డు స్థాయికి చేరిన ఇంధన ధరలు వినియోగదారులకు షాకిస్తున్నాయి.గత 30 రోజులలో మునుపెన్నడూ లేని విధంగా ధరలు పెరిగాయి. ప్రధాన నగరాల్లో లీటరు పెట్రోల్ 90 రూపాయలు దాటేసింది. కోల్‌కతాలో లీటరు పెట్రోల్ ధర (రూ .91.12), చెన్నై (రూ .92.90), బెంగళూరు (రూ .93.98), భువనేశ్వర్ (రూ .92), హైదరాబాద్ (రూ. 94.54), జైపూర్ (రూ. 97.34), పాట్నా (రూ. 93.56), తిరువనంతపురం (రూ. 92.81)గా ఉంది. రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఇప్పటికే పెట్రోల్ లీటరు ధర సెంచరీ దాటేసింది. ఈ నెల 23న పెట్రోల్ డీజిల్ ధరలు 35 పైసలు చొప్పున పెంపు తరువాత దేశ రాజధాని ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర 91 రూపాయల మార్క్, ముంబై లో 97 రూపాయల ఎగువకు చేరింది. రెండు వారాలుగా పెరుగుతున్న ధరలపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తుండగా తాజాగా ధరల పెంపుపై లారీ యజమానులు ఆందోళనకు దిగారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా శుక్రవారం (ఫిబ్రవరి 26) భారత్ బంద్‌కు పిలుపునిచ్చారు.

# సాహా కోసమే ధోనీ రిటైర్మెంట్



**ఇంటర్నెట్‌డెస్క్:** వికెట్‌కీపర్ వృద్ధిమాన్ సాహాకు అవకాశాలు దక్కడం కోసమే టీమిండియా మాజీ సారథి ఎంఎస్ ధోనీ టెస్టులకు వీడ్కోలు పలికాడని పేసర్ ఇషాంత్ శర్మ అన్నాడు. రవిచంద్రన్ అశ్విన్ యూట్యూబ్ ఛానల్‌లో ధోనీతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నాడు. మహీ వ్యక్తిగత రికార్డులను పట్టించుకోడని, జట్టు గురించే ఆలోచిస్తాడని లంబూ తెలిపాడు. 2014 ఆస్ట్రేలియా పర్యటనలో మెల్‌బోర్న్ టెస్టు అనంతరం ధోనీ టెస్టులకు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. దీంతో ఆ సిరీస్‌లోని ఆఖరి టెస్టుకు కోహ్లీ నాయకత్వ బాధ్యతలు అందుకున్నాడు."మెల్‌బోర్న్ టెస్టులో మోకాలి నొప్పితో విపరీతంగా ఇబ్బందిపడ్డాను. దాదాపు ప్రతి సెషన్‌కు ఇంజెక్షన్లను తీసుకుని బౌలింగ్ చేశా. కానీ ఆ మ్యాచ్ తర్వాత ధోనీ రిటైర్ అవుతున్నాడని ఎవరి కీ తెలియదు. ఎందుకంటే అందరం టెస్టు మ్యాచ్‌పైనే నిమగ్నమై ఉన్నాం. నాలుగో రోజు టీ సమయానికి ధోనీ వద్దకు వెళ్లి.. ఇక నేను ఇంజెక్షన్లను తీసుకోలేనని చెప్పా. దానికి మహీ.. సరే, ఫర్వాలేదు, నువ్వు బౌలింగ్ చేయకని అన్నాడు" అని ఇషాంత్ తెలిపాడు."అయితే రిటైర్మెంట్ అనంతరం.. 'లంబూ నా ఆఖరి టెస్టులో నన్ను ఒంటరిగా విడిచిపెట్టావ్ కదా' అని ధోనీ అన్నాడు. అదే ఆఖరి మ్యాచ్ అని తెలిస్తే కచ్చితంగా బౌలింగ్ చేసేవాడినని దానికి బదులిచ్చా. అది భావోద్వేగ సంఘటన. నిజంగా ఆ టెస్టు ఆఖరి రోజు వరకు అతడు టెస్టులకు వీడ్కోలు పలుకుతున్నాడని తెలియదు" అని ఇషాంత్ తెలిపాడు."ధోనీ దాదాపు 100 టెస్టులకు దగ్గరగా ఆడాడు. అతడు వ్యక్తిగత రికార్డులను పట్టించుకోడు. జట్టు మంచి కోసమే ఆలోచిస్తాడు. అయితే ఇంగ్లాండ్ పర్యటనలో మహీతో మాట్లాడిన ఓ సందర్భం నాకు గుర్తుంది. '100 టెస్టుల మైలురాయిని అందుకోవడం నాకు పెద్ద విషయమేమి కాదు. వచ్చే సిరీస్ భారత్‌లోనే ఉంది' అని నాతో ధోనీ అన్నాడు. అతడు సాహా ఎదుగదల గురించి ఆలోచించి రిటైర్మెంట్ ఇచ్చాడని భావిస్తున్నా. ఆ తర్వాత స్వదేశంలో సుదీర్ఘ సిరీస్ ఉంది. అందుకే అతడు వీడ్కోలు పలికి ఉంటాడు" అని లంబూ పేర్కొన్నాడు. టీమిండియా తరఫున ధోనీ 90 టెస్టులు, 350 వన్డేలు, 98 టీ20లు ఆడాడు. 2020, ఆగస్టు 15న అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై పలికాడు.

## పెదకాకానిలో రెండేళ్ల బాలుడి కిడ్నాప్



**పెదకాకాని, పల్లెవెలుగు:** గుంటూరు జిల్లా పెద్దకాకాని మండల పరిధిలోని ఎస్టీ కాలనీలో రెండేళ్ల బాలుడు కిడ్నాప్‌కి గురయ్యాడు. తమ ఇంటి సమీపంలోని ఓ మర్రి చెట్టు వద్దకు కారులో వచ్చిన ఇద్దరు వ్యక్తులే తమ చిన్నారిని అపహరించి ఉంటారని ఆ బాలుడి తల్లిదండ్రులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాలనీకి చెందిన బాల, ముసలయ్య దంపతులకు రెండేళ్ల బాలుడు జీవా ఉన్నాడు. బుధవారం సాయంత్రం 5గంటల సమయంలో ఇంటి సమీపంలోని ఓ మర్రి చెట్టు వద్దకు ఇద్దరు వ్యక్తులు కారులో వచ్చారు. అందులోని ఓ వ్యక్తి మంచి నీళ్లు కావాలని బాలుడి తల్లిని కోరారు. ఇంతలో అక్కడే ఆడుకుంటున్న బాలుడిని వదిలి ఆమె అతని వద్ద ఉన్న బాటిల్‌ను తీసుకొని ఇంట్లోకి వెళ్లింది. అనంతరం బయటికి వచ్చి చూసేసరికి బాలుడు, కారులో వచ్చిన ఆ ఇద్దరు వ్యక్తులు కన్పించకుండా పోయారని బాలుడి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన సీఐ శోభన్ బాబు.. సమీపంలోని పెట్రోల్ బంక్ సీసీ ఫుటేజీని

# పెట్రో సెగలపై ఆర్‌బీఐ సంచలన వ్యాఖ్యలు

(మొదటిపేజీ తరువాయి )

**(పల్లెవెలుగు న్యూస్‌నెట్‌వర్క్) :** దేశీయంగా రికార్డుస్థాయికి చేరుతున్న ఇంధన ధరలపై ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. మండుతున్న పెట్రోధరలపై కేంద్రం సానుకూల పరిష్కారం చూపాలని ఆయన సూచించారు. అధిక ధరలు కార్లు, బైక్‌లను ఉపయోగించే వినియోగదారులను ప్రభావితం చేస్తాయి. అంతేకాదు తయారీ, రవాణా రంగాలను తీవ?్రంగా దెబ్బ తీస్తాయంటూ ఆందోళన వ?్యక్తం చేశారు. ఇది వ్యాపార వ్యయాలను కూడా ప్రభావితం చేస్తుందని ఆర్‌బిఐ గవర్నర్ వ్యాఖ్యానించారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఇప్పటికే పెట్రోల్ లీటరు ధర సెంచరీ దాటేసింది. వరుస బాదుడు తరువాత ప్రస్తుతం స్థిరంగా దేశంలోని మెట్రో నగరాల్లో పెట్రో ధరలు కొన సాగుతున్నాయి. ఈ నెల 23న పెట్రోల్ , డీజిల్ ధరలు 35 పైసలు చొప్పున పెంపు తరు వాత దేశ రాజధాని ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర 91 రూపాయల మార్క్, ముంబై లో 97 రూపాయల ఎగువకు చేరింది. మరోవైపు డి జిటల్ కరెన్సీ ఆవిష్కారంపై కసరత్తు చేస్తున్నామని ఆర్‌బీఐ గవ ర్నర్ ప్రకటించారు. డిజి టల్ రెవల్యూషన్‌లో తాము వెనకబడి ఉండా లనుకోవడం లేదంటూ క్రిప్టోకరెన్సీ లాంచింగ్‌పై ఇప్పటివరకు వస్తున్న అంచనాలపై క్లారిటీ ఇచ్చారు. బ్లాక్‌చైన్ టెక్నాలజీ ప్రయోజనాలను అందిపుచ్చుకోవాలి.. క్రిప్టోకరెన్సీలకు సంబంధించి తమకు ఆందో ళనలు ఉన్నాయని ఆర్‌బీఐ గవర్నర్ వెల్లడించారు. అయితే తమ డిజిటల్ కరెన్సీ ప్రస్తుత క్రిప్టోకరెన్సీ కంటే భిన్నంగా ఉంటుందని పేర్కొన్నారు. క్రిప్టోకరెన్సీలు ఆసియాలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవ స్థ స్థిరత్వాన్ని ప్రభావితం చేస్తాయనే ఆందోళన వ్యక్తం చేశారు. తమ ఆందోళనను ప్రభుత్వానికి తెలియజేశామన్నారు. డిజిటల్ కరెన్సీని బ్యాన్ చేయాలి రాకేష్ ఝున్ ఝున్‌వాలా క్రిప్టోకరెన్సీకి డిమాండ్ భారీగా పుంజుకున్న నేపథ్యంలో దేశీ య అతిపెద్ద ఇన్వెస్టర్ రాకేష్ ఝున్‌ఝున్‌వాలా కూడా క్రిప్టో కరెన్సీ పై కీలక వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ కరెన్సీని బ్యాన్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విష యంలో రెగ్యులేటర్స్ చొరవ తీసుకో వాలన్నారు. అంతేకాదు బిట్ కాయిన్‌లో తాను పెట్టుబడులు పెట్టేది లేదని తెగేసి చెప్పారు. మరో వైపు దేశీయంగా డిజిటల్ కరెన్సీ ఆందో ళన నేపథ్యంలో ప్రైవేటు క్రిప్టో కరెన్సీ రద్దు దిశగా ప్రభుత్వం అడు గులు వేస్తోంది. కాగా టెస్లా అధినేత ఎలాన్ మస్క్ పెట్టుబడులతో ఇటీవలి కాలంలోబిట్‌కాయిన్ ధర అంతర్జాతీయ మార్కెట్లో ఆల్ టైం గరి ష్టాన్ని తాకింది. దీంతో బిట్‌కాయిన్‌పెట్టుబడులు ప్రపంచ వ్యాప్తంగా చర్చకు తెరతీసింది. అయితే ధరలు చాలా హైలో ఉన్నాయంటూ ఉన్న ట్టుండి ఎలాన్ మస్క్ క్రిప్టోకరెన్సీ బిట్ కాయిన్‌పై చేసిన ట్వీట్ కారణ ంగా భారీ నష్టాన్ని మూట గట్టుకున్నారు. దీనికి తోడు యూఎస్ ట్రెజ రీ సెక్రటరీ జానెట్ యెల్లెన్ బిట్‌కాయన్‌పై విరుచుకుపడిన నేపథ్యంలో బిట్ కాయిన్ ఏకంగా17 శాతం క్షీణించి 45వేల డాలర్లకు పడిపో యింది.

## ధరల పెంపుపై ఆందోళన




**(శ్రీకాకుళం),పల్లెవెలుగు:** పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడంతో సామాన్యుడిపై ఆర్థిక భారం పడుతోందని సీపీఎం నగర కార్యదర్శి టి.తిరుపతిరావు పేర్కొన్నారు. వెంటనే ధరలు తగ్గించాలని డిమాండు చేశారు. లేకుంటే పోరాటాలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. శ్రీకాకుళం నగరంలోని పాతబస్టాండు సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద బుధవారం సీఐటీయూ ప్రతినిధులు ధర్నా చేస్తున్న దృశ్యమే ఇది.

## విదర్భ కేంద్రంగా వైరస్ ఉద్ధృతి

**కట్టడి చేయకుంటే అన్ని రాష్ట్రాలకు వ్యాప్తి.**
**ఆరోగ్యరంగ నిపుణుల హెచ్చరిక**

**(పల్లెవెలుగు,న్యూస్‌నెట్‌వర్క్) :** మహారాష్ట్రలో కరోనా వైరస్ మహమ్మారి తీవ్రత అంతకంతకూ పెరుగుతోంది. ముఖ్యంగా విదర్భ ప్రాంతంలో కేంద్రీకృతమైన వైరస్ ఉద్ధృతి, క్రమంగా పుణె, ముంబయి వంటి ప్రాంతాలకు విస్తరిస్తోందని మహారాష్ట్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. దీన్ని ఇక్కడే నియంత్రించకుంటే దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలకు వ్యాపించే ముప్పు ఉందని అక్కడి ఆరోగ్యరంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు.నాలుగు నెలల అనంతరం మరోసారి ఉద్ధృతి. : నాలుగు నెలల తర్వాత మహారాష్ట్రలో కరోనా రోజువారీ కేసుల సంఖ్య గణనీయంగా పెరిగింది. నిన్న ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది వేల పాజిటివ్ కేసులు బయటపడ్డాయి. ముఖ్యంగా విదర్భ కేంద్రంగా వైరస్ వ్యాప్తి అధికంగా ఉందని, నాగ్‌పూర్ నుంచి అమరావతి, ఔరంగాబాద్ వరకూ వైరస్ వ్యాప్తి కొనసాగుతోందని కరోనాపై మహారాష్ట్ర ప్రభుత్వానికి సాంకేతిక సలహాదారుగా ఉన్న డాక్టర్ సుభాష్ సాలుంకే స్పష్టంచేశారు. ఇది రెండో దఫా విజృంభణ అని చెప్పడం కష్టమేనని అభిప్రాయపడ్డారు. ఒకవేళ దీన్ని ఇక్కడే నియంత్రించకుంటే దేశవ్యాపంగా విస్తరించే ముప్పు కచ్చితంగా ఉందని హెచ్చరించారు.

**భిన్నకారణాలు.:** వైరస్ విజృంభణకు భిన్న అంశాలు కారణమవుతున్నాయని మహారాష్ట్ర వైద్యాధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా వైరస్‌లో కలిగే మార్పులు, వైరస్ వ్యాప్తికి కారణమవుతోన్న వ్యక్తులు, వాతావరణ కాలుష్యం వంటి అంశాలు కారణమవుతున్నాయని పేర్కొన్నారు. వీటి కారణంగానే వైరస్ తీవ్రతలో హెచ్చు తగ్గులు కనిపిస్తాయని.. ఇందులో భాగంగానే రాష్ట్రంలో మొన్నటి వరకు కేసుల సంఖ్య తగ్గినప్పటికీ, ప్రస్తుతం మరోసారి పెరుగు తున్నట్లు తెలిపారు. మహారాష్ట్రలో పలు జిల్లాల్లో వైరస్ ఉద్ధృతికి మార్పు చెందిన రకమా? అని ఐసీఎంఆర్ కూడా చెప్పలేకపోతోందని డాక్టర్ సుభాష్ సాలుంకే అభిప్రా యపడ్డారు. వీటిని తెలుసు కునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వైరస్ ప్రభా వం ఎక్కువగా ఉన్న ప్రాంతాల నుంచి



నమూనా లను వైరాలజీ ల్యాబ్‌కు పంపించినట్లు వెల్లడించారు. వీటి విశ్లేషణ సమాచారం ఫిబ్రవరి చివరి నాటికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు.పలుచోట్ల తప్పని లాక్‌డౌన్ : వైరస్ ఉద్ధృతి పెరుగుతోన్న నేపథ్యంలో తప్పనిసరి పరిస్థితుల్లో చివరి ఆయుధంగా లాక్‌డౌన్ విధించాల్సి వస్తోందని మహారాష్ట్ర నిపుణులు అభిప్రాయపడు తున్నారు. కంటెయిన్‌మెంట్ జోన్లు ఏర్పాటు చేసుకోవడం, స్థానికంగా ఆంక్షలు విధించడం, పర్యవేక్షణ పెంచడం, కొవిడ్ టెస్టింగ్-ట్రాకింగ్‌ను భారీగా పెంచడం వల్ల వైరస్ ఉద్ధృతిని సాధ్యమైనంత వరకు తగ్గించవచ్చని స్పష్టం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వ్యాక్సిన్ తీసుకునేందుకు అవకాశం వచ్చిన ప్రతిఒక్కరూ సహకరించాలని మహారాష్ట్ర ప్రభుత్వానికి కొవిడ్ విభాగం సాంకేతిక సలహాదారుగా ఉన్న డాక్టర్ సుభాష్ సాలుంకే స్పష్టంచేశారు.

# సోషల్‌మీడియాకు భారీ షాక్

.ఓటిటి, సోషల్ మీడియాకు కళ్లెం వేసిన కేంద్రం మూడు అంచెల నియంత్రణ విధానాన్ని అమలు చేయనున్నామని కేంద్ర మంత్రి కేంద్ర మంత్రి ప్రకాష్ జవదేకర్ ప్రకటించారు. ఫిబ్రవరి 25 న విడుదల చేసిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (మధ్యవర్తుల మార్గదర్శకాలు మరియు డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) 2021 నిబంధనల ప్రకారం, ప్రభుత్వం లేదా చట్టపరమైన ఉత్తర్వుల తర్వాత, వీలైనంత త్వరగా కంటెంట్‌ను తొలగించాలి. 36 గంటలవరకు వేచి ఉండకూడదు. ఈ కంపెనీలు అధికారుల నుండి అభ్యర్థించిన 72 గంటలలోపు దర్యాప్తునకు సమాచారం, సహాయం అందించాలి. వెబ్‌సిరీస్‌లలో క్రియేటివిటీ పేరిట హద్దులు మీరిన శృంగారం చూపిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది.కేంద్ర ఐటి మంత్రిత్వశాఖ తాజా ఆదేశాల ప్రకారం ఆయా సంస్థలు భారత్‌లో కార్యాలయాలు ఏర్పాటు చేయాలి. అలాగే చట్టాలు అమలుకు, ఉల్లంఘనపై చర్యలకు సంబంధిత అధికారులను నియమించుకోవాలి. ఫిర్యాదులను పరిష్కరించే అధికారులు 24/7 గంటలు దర్యాప్తు సంస్థలకు అందుబాటులో ఉండాలి

**ముఖ్యమ్మైన విషయాలు :** సోషల్ మీడియా ప్లాట్‌ఫాం డేటా ,కంటెంట్‌ను వినియోగదారుల ఫిర్యాదులను నిర్ణీత కాలంలో పరిష్కరించాలి. అభ్యంతరకరమైన గుర్తించిన తరువాత పోస్టును 24 గంటల్లో తొలగించాలి. లేకపోతే చట్టపరమైన చర్యలు ఉంటాయి. ఓటీటీ ప్లాట్‌ఫాంలలో ఇష్టానుసార వీడియోలు పోస్ట్ చేయరా దు.సోషల్ మీడియాలో కార్యాలయాలు ఏర్పాటు చేయాలి. నోడల్ ఏజెన్సీ ద్వారా 24 గంటలు పనిచేస్తూ పర్యవేక్షిస్తుంది. ఫిర్యాదులను అమలు చేయడానికి నోడల్ ఏజెన్సీ బాధ్యత వహిస్తుంది.ఈ నిబంధనలను ప్రచురించిన తేదీ నుండి 3 నెలల్లోపు చీఫ్ కంప్లైయన్స్ ఆఫీసర్ (సీసీఓ) ను నియమించాలి. చట్టానికి, నిబంధనలకు సీసీఓ బాధ్యత వహించాలి.

**ఓటిటీ లో ఐదు అంశాలు బ్లాక్**
**అసభ్య, అశ్లీల, హింసాత్మక కంటెంట్ పై నిషేధం**
**వయస్సు ఆధారంగా 5 విభాగాలుగా ఓటీటీ విభజన**
**సామాజిక ఉద్రిక్తతలు పెంచే కంటెంట్ పై నిషేధం**
**సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసే పై నిషేధం**

మహిళలు,చిన్నారులు,దళితులనుఅవమానించే కంటెంట్‌పైనిషేధాజ్ఞలు జాతీయ సమగ్రత, సమైక్యతను దెబ్బతీసే కంటెంట్ పై కొనసాగనున్న నిషేధంసోషల్ మీడియాలో అసత్య ప్రచారం పై నియంత్రణ అసత్య ప్రచారం ప్రారంభం చేసే తొలి వ్యక్తి వివరాలు ఖచ్చితంగా వెల్లడించాలి.

కాగా ఇటీవల రైతు ఉద్యమం నేపథ్యంలో కొన్ని హ్యాష్ ట్యాగ్‌లను వాడకుండా నియంత్రించాలని ట్విటర్‌ను కేంద్రం కోరగా ట్విటర్ ఆదేశాలను పాక్షికంగా పాటించడం వివాదానికి దారి తీసింది. దీనికి



తోడు అంతకుముందు, వాట్సాప్ గోప్యతా విధానంలో, వినియోగదారుల డేటాను ఫేస్‌బుక్‌తో పంచుకునే విషయం కూడా తీవ్ర విమర్శలకు కారణం అయ్యింది. ట్విట్టర్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలు కూడా నిబంధనలపై వివక్ష చూపుతున్నాయి. ఈ క్రమంలోనే కీలక చట్టాలను రూపొందించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. తద్వారా కొత్త నిబంధనలతో, బిగ్ టెక్ సంస్థలను నియంత్రించాలని చూస్తున్న ఇతర వివిధ దేశాలలో భారత్ కూడా చేరింది

# శిల్పాన్న అభివృద్ధికి ... గుత్తేదారు తూట్లు!

➲3కోటి ముప్పై లక్షల తో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు

➲నాణ్యతను గాలికొదిలేసిన పర్యవేక్షణ అధికారులు





**పల్లెవెలుగు ,ఆత్మకూరు:** శ్రీశైలం నియోజకవర్గంని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అభివృద్ధి నిర్మాణ పనులు దక్కించుకున్న గుత్తేదారు తూట్లు పొడుస్తున్నారు. నాణ్యతను పూర్తిగా గాలికి వదిలేసి నిర్మాణ పనులు చేపడుతున్నారు. శ్రీశైలం నియోజకవర్గానికి ప్రధాన పట్టణమైన ఆత్మకూరు ఆర్టీసీ బస్టాండ్ కి ఎంతో ప్రాధాన్యత ఉంది .రాష్ట్ర రాజధాని నుండి పలు ప్రధానమైన పట్టణాలకు ఈ బస్టాండ్ ద్వారానే రాకపోకలను సాగించాల్సిందే .అలాంటి బస్టాండ్ ని తమదైన శైలిలో అభివృద్ధి చేయాలని స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పట్టుదలతో నిధులను రప్పించి నిర్మాణ పనులను చేపట్టారు. పనులను దక్కించుకున్న గుత్తేదారు బేస్ మట్టం లో వేయాల్సిన మట్టికి బదులు ఆర్టీసీ లో వాడి పడేసిన పనికిరాని చిత్తు కాగితాలను వేసి నిర్మాణాలు చేపట్టడంతో ప్రయాణాలు సాగిస్తున్న ప్రయాణికులు ముక్కున వేలేసుకుంటున్నారు . ఇదేమని సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే ఏ ఒక్కరు కూడా అందుబాటులో లేనట్లు సమాధానం ఇవ్వడం మరింత ఆశ్చర్యానికి గురి చేస్తోంది. చిన్నపాటి వర్షానికే నదులను తలపించే ఆర్టిసి బస్టాండ్ కి రూపురేఖలను మార్చేందుకు ఎమ్మెల్యే లక్ష్యంగా పెట్టుకొని నిధులను సమకూర్చుకుని ఉంటే ఇదే అదనుగా పనులు దక్కించుకున్న గుత్తేదారులు నాణ్యతను పూర్తిగా గాలికొదిలేసి ఇష్టానుసారంగా పనులు చేపడుతున్నారు పనులను దగ్గరుండి పర్యవేక్షించాల్సిన ఏఈ,డిఈ ,లు ఆ ప్రాంతానికి కన్నెత్తి చూడకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఏది ఏమైనా నియోజకవర్గంలోనే ప్రధానమైన పట్టణంలో సుందరమైన బస్టాండ్ తీర్చిదిద్దాలని ఇలాంటి గుత్తేదారుల పనితీరు ఎలా ఉండబోతుందో వేచి చూడాల్సిందేనని పట్టణవాసులు చర్చించుకుంటున్నారు.

## 11వ పోలీస్ బెటాలియన్‌లో కోవిడ్- 19 వ్యాక్సినేషన్



**పల్లెవెలుగు, కడప క్రైమ్:** రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు కడప లోని 11వ పోలీస్ బెటాలియన్ లో కోవిడ్- 19 వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కమాండెంట్ శ్రీనివాస రావు ఉత్తర్వుల మేరకు అడిషనల్ కమాండెంట్ ప్రభు కుమార్ ఆధ్వర్యంలో బెటాలియన్ లోని కళ్యాణమండపంలో నిర్వహించారు. ఈ వ్యాక్సి నేషన్ కార్యక్రమాన్ని డాక్టర్ శివ కుమార్ డాక్టర్ మాధవన్ వారి సిబ్బంది మరియు బెటాలియన్ యూనిట్ డాక్టర్ మురళి కృష్ణమయ్య మరియు సిబ్బంది పాల్గొని 11వ బెటాలియన్ లోని పోలీసువారికి కోవిడ్- 19 వ్యాక్సినేషన్ వేశారు.

## ఆయన మృతి సాహిత్య రంగానికి తీరని లోటు

### సీపీఐ జిల్లా కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య సంతాపం

**పల్లెవెలుగు, కడప:** ప్రసిద్ధ మార్క్సిస్టు రచయిత సింగమనేని నారాయణ మృతి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య సంతాపం తెలిపా రు.గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సింగమనేనిసాహిత్య విమర్శకుడని, సీమాంధ్రులు, విశాలాంధ్ర తెలుగు కథలు ,తెలుగు కథకులు,కథను రీతులు గ్రంథాల సంపాదకుడుగా ఎనలేని సేవలు అందించారన్నారు కథా వరణం, సమ యమూ సందర్భమూ,సంభాషణ,తెలుగే ఎందు కు,మధు రాంతకం రాజారాం వంటి అనేక గ్రంథాల రచయిత, గొప్ప వక్త సింగమనేని నారాయణ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడి ఈరోజు తుది శ్వాస విడిచారని ఆవేదన వ్యక్తంచేశారు సింగమనేని మృతికి ప్రగాఢమైన సీపీఐ సంతాపం ప్రకటిస్తు న్నదన్నారు .జూదం, సింగమనేని కథలు వంటి కథా సంపుటాలు తో తెలుగు కథావికాసానికి దోహదం చేసిన సింగమనేని మరణం వల్ల తెలుగు సాహిత్యం పెద్ద దిక్కును కోల్పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు.

# అందరికీ అండదండ వైసిపి జెండా - బి.వై రామయ్య





**పల్లెవెలుగు, కల్లూరుఅర్బన్ :** అందరిని ఆదుకునేది అండగా నిలబడేది వైఎస్సార్ సిపి ప్రభుత్వమేనని వైఎస్సార్‌సిపి కర్నూలు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు 19వ వార్డు అభ్యర్థి బి.వై రామయ్య గురువారం ఉదయం బిగ్ బజార్ వెనుక ప్రాంతంలో విస్తృత ప్రచారం నిర్వహించారు.ముందుగా పార్టీ నాయకులు భుపాల్ రెడ్డి నివాసం వద్ద కాలనీ వాసులతో సమావేశం నిర్వ హించారు. అనంతరం అల్పాహారం విందు చేసి వార్డులో పార్క్, డోర్ డెలివరీ వాహనం సందర్శన, భవన నిర్మాణ కార్మికులతో ముచ్చటిస్తూ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బి.వై రామయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వ అభద్రత భావంతో, వ్యవస్థలను మేనేజ్ చేయడం వల్లే స్థానిక ఎన్నికలు జరగలేదని, తద్వారా పట్టణ నగర ప్రాంతాల్లో అనేక సమస్యలు ఏర్పడ్డాయనీ, దీనికి టిడిపి పంచాయతీ ఎన్నికల్లో మూల్యం చెల్లించుకుందని, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కుడా మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. జనమంతా జగనన్నే శాశ్వత ముఖ్యమంత్రిగా ఉండాలనే ధృడమైన సంకల్పం ప్రజల్లో స్పష్టంగా కనబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు శ్రీశ్రీశ్రీ జంబుల పరమేశ్వరి మాత ఉత్సవాలు





**పల్లెవెలుగు, రుద్రవరం:** మండల కేంద్రమైన రుద్రవరం సమీపంలోని నల్లమల అటవీ తీరప్రాంత సమీపంలో కొలువైన శ్రీశ్రీశ్రీ జంబుల పరమేశ్వరి మాత ఉత్సవాలను నేడు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం ఉదయం జంబు ల పరమేశ్వరి మాతకు అభిషేకములు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు . ఉత్సవాల సందర్భంగా వృషభ రాజములకు బండలాగుడు పోటీలు నిర్వహించడం జరుగుతుంది. పోటీలలో గెలుపొందిన వృషభ రాజులకు మొదటి బహుమతి 20 తులాల వెండి లింగం వెంకట రంగనాయకులు శెట్టి, రెండవ బహుమతి 15 తులాల వెండి పంచాయతీ కార్యదర్శి వడ్డె రామకృష్ణ మూడవ బహుమతి 10 తులాల వెండి దేవగుడి జాకీర్ హుస్సేన్ నాలుగవ బహుమతిని 6 తులాల వెండి కొండబోయిన వెంకటరమణ అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తిగల రైతులు పోటీలలో పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.

## కరోనా వ్యాక్సిన్ వేయించుకున్న ఎస్ఐ శ్రీనివాసులు



**పల్లెవెలుగు, పెద్దకడబూరు:** కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండలం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలీస్ సిబ్బంది కరోనా వ్యాక్సిన్ వేయించుకోవడం జరిగింది అలాగే ఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఎస్పి ఫకీరప్ప ఉత్తర్వుల మేరకు ఆదోని సబ్ డివిజన్ డిఎస్పీ ,సలహా మేరకు ఈరోజు పెద్దకడబూరు పి.హెచ్.సి నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో కోవిడ్ వ్యాక్సిన్ వేయడం జరిగింది. అలాగే ప్రతి ఒక్కరు మాస్కు ధరించి కోవాలని సోషల్ డిస్టెన్స్ పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సుల్తాన్ మరియు శాంతి జ్యోతిఅలాగే హెడ్ కానిస్టేబుల్ నజీర్ కానిస్టేబుల్ గోపాలకృష్ణ లక్ష్మీకాంత్ నాగరాజు పెద్దయ్య చంద్ర కలీదార్ పాల్గొనడం జరిగింది.

## ఎన్నికల ప్రచారంలో సమ్మెట వాణి



**పల్లెవెలుగు, కడప కార్పొరేషన్:** కడప పట్టణంలోని 37 వ డివిజన్ వైసిపి అభ్యర్థి సమ్మెట వాణి గురువారం షాహి పేట్ లో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె వార్డు ప్రజలతో మాట్లా డుతూ గత ఎన్నికలలో కూడా ఈ వార్డు ప్రజలు తనకు ఓటు వేసి గెలి పించారని ఈ వార్డు ప్రజలకు కావలసిన అవసరమైన రేషన్ కార్డు పింఛన్ లు మొదలైనవి వ చ్చేలాగా చేశానని కానీ కరోనా కారణం అందరికీ రేషన్ కార్డులు పింఛన్లు ఇప్పించ లే కపో యానని ఈసారి మళ్లీ గెలిపిస్తే మిగిలిన వారికి కూడా రేషన్ కార్డు పింఛన్లు వచ్చేలాగా చే స్తా నని ఈ వార్డులో ఏ చిన్న సమస్య ఉన్నా తనకు తెలియపరిచిన వెంటనే ఆ సమస్య పరి ష్కారం దిశగా కృషి చేస్తానని ప్రతి ఇంటికి వెళుతూ ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తూ ప్ర చా రం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఆమెతో పాటు వైసీపీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోవిడ్ రహిత సమాజం కోసం... అందరూ ముందడుగేయాలి

➲అపోహలు, భయాందోళనలు విడనాడండి

➲జిల్లా జాయింట్ కలెక్టర్ (అభివృద్ధి) సీఎం.సాయికాంత్ వర్మ

➲ప్రజల్లో స్ఫూర్తిని నింపేందుకు టీకా వేసుకున్న జేసీ దంపతులు




**పల్లెవెలుగు బ్యూరో, కడప :** కోవిడ్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలి. అపోహలు, భయాందోళనలు వీడి నిర్భయంగా కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకోవాలని జేసీ (అభివృద్ధి) సాయికాంత్ వర్మ పిలుపునిచ్చారు.గురువారం రిమ్స్(జిజిహెచ్)లో.. ఆయన సతీమణి డా.పృధ్వితో కలిసి జేసీ సాయికాంత్ వర్మ మొదటి విడత వ్యాక్సినేషన్ టీకా వేయించుకుని.. జిల్లాలోని కోవిడ్ ఫ్రెంట్ లైన్ సిబ్బంది (వారియర్స్) లో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లాలో కోవిడ్ ఫ్రెంట్ లైన్ వారియర్స్ కు మొదటి విడత కోవిడ్ వ్యాక్సినేషన్ వేయించుకునేందుకు ఈ రోజు (గురువారం) చివరిరోజు కావడంతో.. తన సతీమణి డా. పృధ్వితో కలిసి తాను కూడా కోవిడ్ వ్యాక్సిన్ టీకా వేయించుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లాలో వేలాది మంది వైద్య సిబ్బంది, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ, పోలీసు సిబ్బంది వ్యాక్సినేషన్ చేయించుకుని.. ఆరోగ్య వంతంగా ఉన్నారన్నారు. కోవిడ్ వ్యాక్సినేషన్ పై ఇంకా కొంతమందిలో అవగాహన లోపం, భయం, అపోహలు నెలకొని ఉన్నాయని.. ఆ కారణంగా వ్యాక్సిన్ వేయించుకునేందుకు వెనుకాడుతున్నారన్నారు. వ్యాక్సినేషన్ పై అక్కడక్కడా వచ్చే వదంతులను నమ్మరాదని, ప్రతి ఒక్కరూ ధైర్యంగా వ్యాక్సిన్ వేయించుకోవచ్చని ఆయన తెలిపారు. వ్యాక్సిన్ వేసుకోవడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు సంభవించవని, ఇప్పటికే జేసీ ధర్మ చంద్రా రెడ్డి, డిఆర్వో మాలోల, కడప నగరపాలక కమీషనర్ లవన్న లతో పాటు కలెక్టరేట్ లోని సెక్షన్ సూపరింటెండెంట్లు వ్యాక్సిన్ వేయించుకున్నారని.. ప్రస్తుతం వారందరూ యధాలాపంగా చురుగ్గా, తమ దైనందిక విధులను నిర్వర్తిస్తున్నారన్నారు. వీరందరినీ స్ఫూర్తిగా తీసుకుని ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి.. నిరభ్యంతరంగా కోవిడ్ వ్యాక్సినేషన్ చేయించుకుని.. జిల్లాను కోవిడ్ రహిత జిల్లాగా మార్చి.. ఆరోగ్యకరమైన సమాజ స్థాపనలో అందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా జేసీ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ సూపరింటెండెంట్ డా.ప్రసాద్ రావు, సిఎస్ ఆర్ఎంఓ డా.కొండయ్య, డిప్యుటీ సిఎస్ ఆర్ఎంఓ డా. సునీత, నర్సింగ్ సూపరింటెండెంట్ శ్రీకళ, ఇతర నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓట్లేసి గెలిపించిన గ్రామస్తులకు హృదయపూర్వక కృతజ్ఞతలు : సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరమ్మ కుమార్



**పల్లెవెలుగు,ఏలూరు:** దెందులూరు నియోజకవర్గం దెందులూరు మండలం గోపన్నపాలెం గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి సర్పంచ్ గా బరిలోకి దిగిన శ్రీమతి కోటే నాగమల్లేశ్వరమ్మ కుమార్ తన ప్రత్యర్థులపై 1075 ఓట్లు మెజార్టీతో అఖండ విజయం సాధించారు.విద్యావంతురాలైన నాగ మల్లేశ్వరమ్మ తన భర్త కుమార్ కాంక్షతో గ్రామస్తులు అభిలాషతో తను చేస్తున్న హెడ్ మాస్టారు ప్రభుత్వ ఉద్యోగాన్ని తృణ ప్రాయంగా పక్కన పెట్టి ప్రజాసేవకు.గ్రామ శ్రేయస్సుకు తాను సేవ చెయ్యాలనే అంకిత భావంతో ముందు కొచ్చ నన్నారు.తనను తన కుటుంబాన్ని నమ్మి కుటుంబ తోబుట్టువు గా ప్రేమించి.ఆడపడుచుగా ఆదరించి ఓట్లేసిన గ్రామంలో అన్నదమ్ములకు.అక్కాచెల్లెళ్ల కు శిరస్సు వంచి ప్రతి ఒక్కరికి పేరుపేరునా నాగ మల్లేశ్వరమ్మ కృతజ్ఞతలు తెలియజేశారు.మీ నమ్మకాన్ని వమ్ముచేయకుండా.నిరంతరం అందుబాటులో ఉంటు గ్రామంలో సమస్యల పరిష్కారంపై అహర్నిశలు శ్రమిస్తానన్నరు.ముఖ్యంగా గ్రామంలో ఎలక్ట్రిసిటీ రోడ్లు.డ్రైనేజీలు.వీధిలైట్లు.మంచి నీటి సమస్యలు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు.వేగవరం గ్రామంలో స్మశానవాటిక సమస్య ఉందని కర్మకాండలు జరిపేటప్పుడు వెలువడే దుర్వాసన.మంటల ద్వారా వ్యాపించే బూడిద వల్ల.పొల్యూషన్ వల్ల అవాంతరాలు ఏర్పడి గ్రామస్తులు అనారోగ్యాల పాలవుతున్నా రన్నరు.స్థల సేకరణ చేసి సమస్యను పరిష్కరించే మార్గంగా లేదా అధునాతన టెక్నాలజీతో బర్నింగ్ పక్రియను కొనసాగించడమా గ్రామ.బోర్డు సభ్యులతో చర్చించి పరిష్కార దిశగా పనులు కొనసాగిస్తామన్నారు. గ్రామ సచివాలయం వాలంటరీ సిబ్బంది నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నాగమల్లేశ్వరమ్మ కుమార్ ను మర్యాద పూర్వకంగా నివాసంలో కలుసుకుని పూలమ మాలలు అందించి శుభాకాంక్షలు తెలియజే శారు. సర్పంచ్ మాట్లాడుతూ విశ్వనీయత తో పని చేసి.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేస్తూ ప్రజల మన్ననలు పొందారన్నారు.గ్రామంలో ఏ సమస్య తలెత్తినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని.సమిష్టి కృషితో పారదర్శకంగా మనమంతా పని చేద్దామని సర్పంచ్ నాగమల్లేశ్వరమ్మ కుమార్ అన్నారు.

## సామాజిక మాధ్యమాలకు కొత్త నియమావళి!

**నియంత్రణలతో ముసాయిదా సిద్ధం**

**దిల్లీ:** సమాచార నియంత్రణ విషయమై ట్విటర్‌తో నెలకొన్న వివాదం నేపథ్యంలో సామాజిక మాధ్యమాలపై కొత్త నిబంధనల అమలుకు భారత ప్రభుత్వం యోచిస్తోంది. ఇందుకుగాను 'మార్గదర్శకాలు, డిజి టల్ మీడియా నియమావళి'కి సంబంధించి ముసాయిదా తయా రైనట్లు ఓ ప్రముఖ వార్తాసంస్థ తెలిపింది. అందులోని కీలకాంశాలను వెల్లడించింది. చట్టవిరుద్ధమైన లేదా తప్పుడు సమాచారాన్ని నియ ంత్రించేందుకు 2018 నుంచి ప్రభుత్వం కఠిన నిబంధనల రూప కల్పనకు యోచిస్తోంది. తాజాగా రైతుల ఆందోళనలకు సంబ ంధించిన సమాచారాన్ని



తొలగించాలంటూ ఇచ్చిన ఆదేశాలను ట్విట ర్ పట్టించుకోకపోవడం దీనికి ఆజ్యం పోసింది. కొత్త ముసాయిదా ప్రతిపాదనల ప్రకారం.. చట్టబద్ధమైన నిబంధనలు వర్తింపజేస్తారు. ఒక సమాచారాన్ని (కంటెంట్) తొలగించాల్సిందిగా ప్రభుత్వపరమైన లేదా చట్టబద్ధమైన ఆదేశాలిస్తే వీలయినంత త్వరగా 36 గంటలు దాటకుండా దాన్ని పాటించాల్సి ఉంటుంది. ఏదైనా దర్యాప్తు విష యం లేదా సైబర్ సంబంధిత సంఘటనలకు సంబంధించి అడిగిన మేరకు 72 గంటల్లోగా ఆయా సంస్థలు సహకారం అందించాల్సి ఉంటుంది. లైంగిక చర్యలు లేదా సంబంధిత అంశాలకు సంబ ంధించిన పోస్టులు ఉంటే వాటిపై ఫిర్యాదు అందిన రోజునే ఆ కంట ెంట్‌ను తొలగించాల్సి ఉంటుంది. జాతి, మతపరమైన అంశాలకు సంబంధించిన కంటెంట్‌ను పరిశీలించేందుకు కంపెనీలు ఓ అది ,కారిని నియమించాల్సి ఉంటుంది. అలాగే ఫిర్యాదుల పరిష్కారానికి ఓ అధికారిని నియమించాలి. వీరంతా భారత పౌరులే అయి ఉండా లి. ఈ నిబంధనలు ఇతర డిజిటల్, ఆన్‌లైన్ మీడియాకు కూడా వర్తిస్తాయని ముసాయిదాలో పేర్కొన్నట్లు ఆ వార్తాసంస్థ వెల్ల డించింది. అయితే ఈ నిబంధనలను ఎప్పుడు ప్రకటిస్తారన్నది స్పష్టం కాలేదని, వీటిలో కొన్ని మార్పులు కూడా ఉండే అవకాశం ఉందని పేర్కొంది. ముసాయిదా నిబంధనల విషయమై ప్రస్తావించగా కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ గానీ, ఫేస్‌బుక్, ట్విటర్‌లు గానీ స్పంది ంచలేదని తెలిపింది.

# ధరాఘాతం ఎన్నాళ్ళు... చూడరా జనం కన్నీళ్లు!!

## యువ స్వరాన ప్రజల గోడు



**పల్లెవెలుగు,గాజువాక:** ఎంవీపీ కాలనీ, పెందుర్తి, వేపగుంట, సాగర్‌నగర్, విశాలాక్షినగర్ గాజువాక ఎంవీఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ)కు మార్చి 10న ఎన్నికలు జరగనున్నాయి. మేయర్ పీఠం దక్కించుకునేందుకు పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఇదే సమయంలో యువ ఓటర్ల మనోగతంపై 'ఈనాడు' బుధవారం నిర్వహించిన సర్వేలో ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. 610 మంది యువత తమ అభిప్రాయాలు వెల్లడించారు. సామాన్యుల గోడు ఆలకించే వారికే పట్టం కట్టాలని యువత పేర్కొన్నారు. నగర ప్రజల జీవన విధానానికి తగిన రీతిలో మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని సూచించారు. గాజువాక ఎంవీఆర్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ వి.రామారావు, ప్రిన్సిపల్ బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ ఎస్.వి.కృష్ణబీ ఎంవీపీ కాలనీ ఎస్.వి.వి.పి. వి.ఎం.సి. డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ జగదీశ్వరరావు, ఎన్.ఎస్.ఎస్. పి.ఒ. డాక్టర్ అప్పారావుబీ పెందుర్తి ఆదర్శ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ టి.థియోఫిలస్‌బీ వేపగుంట ఎస్‌వీఎల్‌ఎన్ డిగ్రీ కళాశాల కోఆర్డినేటర్ భగవాన్, రుషికొండ జీవీపీ ఇంజినీరింగ్ కళాశాల, చినగదిలి స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం, డాక్టర్ వి.ఎస్.కృష్ణాప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రతినిధులు సమన్వయం చేశారు. పెరిగిపోతున్న ధరలు అదుపు చేయకపోతే ప్రజలు మరిన్ని కష్టాల్లో కూరుకుపోతారు. కరోనా నేపథ్యంలో సరికొత్త ఉపాధి అవకాశాలకు పాలకులు దారి చూపాలి అని ఎక్కువ మంది పేర్కొన్నారు. ఓటేసే ముందు వీటి గురించి ఆలోచిస్తాం ఎస్‌వీఎల్‌ఎన్ కళాశాల విద్యార్థినులు మంచి పాలన అందించేవారికి ప్రాధాన్యత. సుపరిపాలన అందించగలవారినే ఎన్నుకునేందుకు ప్రాధాన్యం ఇస్తాం. అలాంటి వ్యక్తులు ఎన్నిక కావాలంటే అందరూ తప్పనిసరిగా ఓటు వేయాలి. ప్రతి ఒక్కరికి రాజ్యాంగం కల్పించిన హక్కును సద్వినియోగం చేసుకోవాలి. తద్వారానే మెరుగైన పాలనను సాధించగలం. ధరల తగ్గింపే కీలకం. ఇటీవల పెట్రోల్, వంటగ్యాస్ ధరలు చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. నిత్యావసరాలు ధరలు కూడా అలాగే ఉన్నాయి. ఈ ధరలు అనుకూలంగా ఉన్నపుడే ఇంటిల్లిపాదీ సంతోషంగా ఉంటుంది. ధరలు ఆకాశాన్ని అంటితే బతకులు విలవిల్లాడుతాయి. ధరల తగ్గింపుపై శ్రద్ధ చూపే పాలకులకే విజయావకాశాలు ఉంటాయి. మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం తప్పనిసరి నగరం అంటే ఎంతో మందికి ఉపాధి కల్పించే ప్రాంతం. ఇక్కడి ప్రజలకు కనీస సదుపాయాలను కల్పించాలి. ఈ తరహా పాలన అందించేవారిని ఎన్నుకోవాలంటే ఓటు వేస్తేనే సాధ్యమవుతుంది. ప్రజల అవసరాలను తీర్చటానికి, నిజమైన ప్రజాస్వామ్య పరిపాలనకు, ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచే నాయకులను ఓటుతో ఎన్నుకుందాం. విశాఖ నగర జనాభా రోజురోజుకీ పెరుగుతోంది. ఆ స్థాయిలో మౌలిక వసతులు కల్పించాలి. గతుకుల దారులను బాగు చేయాలి. జీవీఎంసీలో విలీనమైన ప్రాంతాల్లో రహదారులను అభివృద్ధి చేయాలి. కొండవాలు ప్రాంతాలు, మురికి వాడల్లో మంచి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి.

# టీడీపీ సినిమా ముగిసింది

**చంద్రబాబు కాలం అయిపోయింది**

**పురపాలక, పరిషత్ ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీదే విజయం**

**మంత్రి ఆదిమూలపు సురేష్**



**పల్లెవెలుగు,అమరావతి:** "టీడీపీ సినిమా ముగిసింది. చంద్రబాబు కాలం అయిపోయింది. ప్రజలు, టీడీపీ శ్రేణులు చంద్రబాబును నమ్మట్లేదు. సీఎం జగన్ చెప్పింది చేస్తాడనే నమ్మకం ప్రజలకేర్పడింది. పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో ఇది ప్రతిబిం బించింది" అని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. ఈ ఎన్నికల్లో నెగ్గినట్లుగానే త్వర లో జరగనున్న పురపాలక, పరిషత్ ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీ విజయం సాధిస్తుందన్నారు. 12 కార్పొరేషన్లు, 75 మున్సిపల్ స్థానాలను వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకుంటుందన్నారు. ఎన్నికల్లో తన పార్టీ గెలిస్తే ప్రజల మద్దతు తమకే ఉన్నట్టు, వైఎస్సార్‌సీపీ గెలిస్తే అక్రమాలు జరిగినట్లు చెప్పడం చంద్రబాబు నైజ మని విమర్శించారు. అసలు ఎన్నికల్లో అక్ర మాల సృష్టికర్త చంద్రబా బేన న్నారు. మంత్రి సురేష్ బుధవారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాల యం వద్ద మీడియాతో మాట్లాడారు. దేశంలోనే అత్యుత్తమ పాలన అంది స్తున్న సీఎంలలో ఒకరుగా గుర్తింపు తెచ్చుకున్న వైఎస్ జగన్ పాలనకు పంచాయతీ ఎన్నికలు దర్పణం పట్టాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో దాదాపు తొంభైశాతం ఏడాదిన్నరలోనే నెరవేర్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. అలా మాట్లాడడం బాబుకే చెల్లు. కుట్రలు, కుతంత్రాలతో ఏదోరకంగా విజయం సాధించాలని ప్రయత్నించి టీడీపీ అధినేత చంద్ర బాబు చతికిలపడ్డారని ఆదిమూలపు విమర్శిం చారు. సొంత నియోజకవర్గం కుప్పంలో తనద్వారా లబ్ధి పొందినవారితో పెద్ద ఎత్తున డబ్బు పంపిణీ చేసినా అరకొర స్థానాలకే పరిమితమయ్యా రన్నారు. "మొదటి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాల తరువాత వైఎస్సార్‌సీపీని విమర్శించారు. రెండో విడత ఫలితాలు వెలువడగానే ఎన్నికల కమిషన్‌ను విమర్శించారు. ఇప్పుడు నాలుగో విడత ఫలితాలు వెలువడగానే యాభై శాతం మేమే గెలిచామంటూ చెప్పుకుంటున్నారు. ఒక్కో విడతలో ఒక్కోవిధంగా మాట్లాడటం చంద్రబాబుకే చెల్లుతుంది. పంచాయతీ ఎన్నికల ఫలితాలతో చంద్రబాబుకు మతి చెలించింది. టీడీపీ శ్రేణులు ఆ పార్టీని వీడటం ఖాయం" అని పేర్కొన్నారు.

## పెండింగ్ కేసులు పరిష్కరించాలి



**మాట్లాడుతున్న ఎస్పీ సింధుశర్మ**

**జగిత్యాల, పల్లెవెలుగు:** జిల్లాలో పెండింగ్ కేసులను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ సీహెచ్.సింధుశర్మ ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని అధికారులతో నేర సమీక్ష జరిపారు. ఆమె మాట్లాడుతూ స్టేషన్ల వారీగా వర్టికల్ విధానాన్ని ఖచ్చితంగా అమలు చేసి ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. డయల్ 100కు వచ్చే సమాచారంపై వెంటనే స్పందించి తీసుకున్న చర్యలు, సమయం నమోదు చేయాలన్నారు. రహదారి ప్రమాదాల నియంత్రణకు శ్రద్ధ చూపాలని సంబంధిత శాఖల అధికారులతో ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి సూచికలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని పోలీసుస్టేషన్లలో ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని ఈ-పెట్టి కేసులు నమోదు చేయాలన్నారు. నేరాల నియంత్రణతోపాటు దర్యాప్తునకు దోహదపడేందుకు అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని రాత్రింబవళ్లు తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా గత నెలలో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి రివార్డులు అందించారు. సమీక్షలో అదనపు ఎస్పీ కె.సురేష్‌కుమార్, డీఎస్పీలు పి.వెంకటరమణ, ఎం.డి.గౌస్‌బాబా, సి.ప్రతాప్, ఏవో చంద్రమోహన్, డీసీఆర్బీ, ఎస్బీ, ఐటీ కోర్ ఇన్స్‌పెక్టర్లు రాఘవేంద్రరావు, శ్రీనివాస్, సరిలాల్, జిల్లాలోని ఎస్సైలు, సీఐలు పాల్గొన్నారు.

## కోలుకుంటున్న 'చిరుత' వీరుడు



**హాసన,పల్లెవెలుగు :** చిరుత దాడిలో తలకు బలమైన గాయాలైన రాజగోపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. హాసన జిల్లా అరసికెరె తాలూకా బెండిగెరె వద్ద కుటుంబ సభ్యులపై చిరుత దాడిచేస్తుండటాన్ని చూసి.. ప్రాణాలొడ్డి ప్రతిఘటించిన రాజగోపాల్ సాహసాన్ని అన్ని వర్గాల ప్రజలూ ప్రశంసించారు. ఆ సంఘటనలో చిరుతను సంహరించిన విషయం తెలిసిందే. పోరాట వేళ చిరుత పంజా విసరడంతో తలకు, భుజంపై రాజగోపాల్‌కు తీవ్ర గాయాలైన విషయం తెలిసిందే. ఈ సంఘటన జరిగిన వెంటనే స్థానికులు ఆయనను ఆసుపత్రికి తరలించారు. ఆయనకు ఎలాంటి ప్రాణాపాయం లేదని గ్రామస్థులు తెలిపారు. చిరుతతో దాదాపు 20 నిమిషాలపాటు ఆయన వీరోచితంగా పోరాడారు. ఎన్నిసార్లు పంజాతో దాడిచేసినా రక్త గాయాల బాధను ఓర్చుకుంటూ ఏమాత్రం వెనుకంజ వేయకుండా దానిపై కట్టెతో దాడిచేసి.. చివరికి మెడను గట్టిగా అదిమిపట్టి.. ఊపిరాడకుండా చేసి నేలకొరిగేలా చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. చిరుతతో పోరాడిన రాజగోపాల్ బాగా అలిసిపోయారని ప్రస్తుతం కోలుకుంటున్నట్లు పేర్కొన్నారు.

# మార్కెటింగ్‌సమాచారంతో లాభాలు



**బ్రోచర్ విడుదల చేస్తున్న వ్యవసాయ**

**శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు**

**దర్శి, పల్లెవెలుగు:** దర్శి కృషి విజ్ఞాన కేంద్రంలో కోఆర్డినేటర్ డా.దుర్గాప్రసాద్ అధ్యక్షతన బుధవారం వ్యవసాయ మార్కెటింగ్ పై భాగస్వాముల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు లాం మార్కెటింగ్ ఇంటెలిజెన్స్ ప్రధాన పరిశోధకుడు డా.జి. రఘునాథరెడ్డి రైతులకు పంటల ఉత్పత్తులపై అవగాహన కల్పించారు. రైతులకు ఉత్పత్తి సంబంధిత సాంకేతిక సలహాలు, మారుతున్న ప్రపంచీకరణలో కచ్చితమైన మార్కెటింగ్ సమాచారం రైతులకు లాభాలను అందిస్తుందని వివరించారు. కనీస మద్దతు ధర కల్పించటానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ పాలకవర్గ సభ్యులు డా.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో ధరల కచ్చితత్వాన్ని పెంచటానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. విశ్రాంత ఆర్థిక శాస్త్రవేత్త డా.డి.విష్ణుశంకరరావు మాట్లాడుతూ.. పని సరళీకరణకు, భాగస్వాములైన రైతులు, వ్యాపారులు, మార్కెటింగ్, వ్యవసాయ విభాగాల వారికి అవగాహన వేగంగా కల్పించటానికి గుంటూరు లాం లో ఇంటెలిజెన్స్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా డీడీఏ డా.ఎస్.శ్రీనివాసరావు, జిల్లా ఏడీఎం ఉపేంద్రకుమార్, ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త డా.భారతి, డాట్ ప్రధాన శాస్త్రవేత్త డా.వరప్రసాదరావు, ఇతర శాస్త్రవేత్తలు, వ్యవసాయ అనుబంధ సంస్థల అధికారులు, రైతులు, వర్తకులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో రైతుల అభిప్రాయాలను కోరగా పలువురు రైతులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. మద్దతు ధరలను ప్రభుత్వం గొప్పగా చెప్పుకొంటున్నా, క్షేత్రస్థాయిలో వాటి అమలు పూర్తి భిన్నంగా ఉందని తెలిపారు.

## పెట్రో ధరల మంటపై నిరసన



**ఆటోలను లాగుతూ నినాదాలు చేస్తున్న చోదకులు**

**విజయనగరం,పల్లెవెలుగు:** మోదీ నాయకత్వంలో కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఇష్టానుసారంగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తోందంటూ శ్రీ విజయదుర్గా ఆటో వర్కర్స్ యూనియన్(ఏఐఎఫ్‌టీయూ న్యూ) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆటో చోదకులు బుధవారం వినూత్న నిరసన చేపట్టారు. డీఎస్ఎంటీ కాంప్లెక్స్ నుంచి కన్యకాపరమేశ్వరి ఆలయం వరకు ఆటోలు లాగుతూ నిరసన ప్రదర్శన, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆటో సంఘం కార్యదర్శి రెడ్డి నారాయణరావు, యూనియన్ అధ్యక్షుడు నీలాపు అప్పలరాజురెడ్డి మాట్లాడుతూ 2014లో లీటరు పెట్రోల్ రూ.71, డీజిల్ రూ.58కే వచ్చేదని.. ప్రస్తుతం రూ.100కు చేరువలో ఉందని తెలిపారు. ఆటోయూనియన్, ఏఐఎఫ్‌టీయూ న్యూ నాయకులు మొయిద సన్యాసిరావు, ఎం.అప్పలరాజు, బి.గిరిప్రసాద్, బన్నీ, ధర్మ, కనక తదితరులు పాల్గొన్నారు.

# మీకోసం నిలబడతా..మిమ్మల్ని నిలబెడతా

**విశ్వవిద్యాలయాల విద్యార్థులతో సమావేశం**

**హైదరాబాద్:** తెలంగాణలోని వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులతో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తె షర్మిల సమావేశమయ్యారు. లోటస్‌పాండ్‌లోని ఆమె నివాసంలో విద్యార్థులతో భేటీ అయ్యారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలు, ఫీజు రీయిం బర్స్‌మెంట్ పథకం అమలుతీరు తదితర అంశాలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అమలు కాకపోవడంతో పలువురు ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థులు షర్మిల దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ అంద కపోవడంతో అష్టకష్టాలు పడుతున్నారని చెప్పారు. అనంతరం షర్మిల మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యార్థులకు అండగా ఉంటానని చెప్పారు.



మీకోసం నిలబడతా..మిమ్మల్ని కూడా నిలబెడతా అని వ్యాఖ్యానించారు.

పల్లెవెలుగు




## నరసరావుపేట విద్యార్థిని కుటుంబానికి పరిహారం




**నరసరావుపేట పల్లెవెలుగు:** గుంటూరు జిల్లా నరసరావుపేటలో డిగ్రీ విద్యార్థిని అనూష(19) హత్య నేపథ్యంలో బాధిత కుటుంబానికి జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ పరిహారం ప్రకటించారు. రూ.10లక్షల నగదు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 2 సెంట్ల స్థలం ఇస్తామని చెప్పారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులను సబ్‌కలెక్టర్ శ్రీవాసునుపుర్ అజయ్‌కుమార్ బాధిత కుటుంబానికి అందించారు. అనూషను తోటి విద్యార్థి విష్ణువర్ధన్‌రెడ్డి గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం నిందితుడు ఠాణాకు వెళ్లి పోలీసులకు లొంగిపోయాడు. హత్య సమాచారం అందుకున్న పోలీసులు ఘట నాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న మృతురాలి కుటుంబసభ్యులు, కళాశాల విద్యార్థులు ఏరియా ఆసుపత్రి మార్చురీ వద్ద నుంచి మృతదేహంతో ర్యాలీగా పల్నాడు బస్టాండ్ కూడలికి చేరుకుని ఆందోళనకు దిగారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు ధర్నా కొనసాగించారు. మధ్యలో పోలీసులు, ఇతర అధికారులు వచ్చి మాట్లాడినా ప్రయోజనం లేకపోయింది. సబ్‌కలెక్టర్ వచ్చి బాధిత కుటుంబసభ్యులతో చర్చలు జరిపినా వారు ఆందోళన విరమించలేదు. ఈ ఆందోళనకు తెదేపా, సీపీఐ పార్టీలతో పాటు ఏఐఎస్‌ఎఫ్ సహా వివిధ సంఘాల ప్రతినిధులు మద్దతు తెలిపారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు, సత్తెనపల్లి తెదేపా నేత కోడెల శివరాం, నరసరావుపేట తెదేపా ఇన్‌ఛార్జ్ అరవిందబాబు తదితరులు ఆందోళన జరిగే ప్రాంతానికి చేరుకున్నారు. వారు కూడా ధర్నాలో పాల్గొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీంతో సబ్‌కలెక్టర్ ఈ పరిణామాలపై జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులతో చర్చించి బాధిత కుటుంబానికి పరిహారం ప్రకటించారు. అనంతరం దానికి సంబంధించిన ఉత్వర్వులను బాధిత కుటుంబానికి అందజేయడంతో రాత్రి 9.30గంటల సమయంలో వారు ఆందోళన విరమించారు. అనంతరం విద్యార్థిని మృతదేహాన్ని స్వగ్రామం ముప్పాళ్ల మండలం గోళ్లపాడు గ్రామానికి తరలించారు.

# మీరు డయాబెటికా?



**పల్లెవెలుగు:** అదుపులో లేకుండా ఉండే చక్కెరవ్యాధి అన్ని అవయవాలతో పాటు కంటిని కూడా దెబ్బతీస్తుందన్న విషయం తెలిసిందే కదా. ఇలా డయాబెటిస్ కారణంగా కంటికి కూడా పలు సమస్యలు వస్తాయి. వాటిలో ముఖ్యమైనది 'డయాబెటిక్ రెటినోపతి'. మిగతా ఏదైనా అవయవానికి లోపం వస్తే కొద్దో గొప్పో సమస్యను మేనేజ్ చేయవచ్చేమోగానీ... కంటికి వచ్చే సమస్యలతో అంతా అంధకారమైపోతుంది. అందుకే డయాబెటిస్ ఉన్నవారు అన్ని అవయవాల విషయంలోనూ జాగ్రత్తగా ఉన్నప్పటికీ ... కంటి విషయంలో మరింత ఎక్కువ జాగ్రత్తగా ఉండాలన్న విషయం గుర్తుంచుకోవాలి. షుగర్‌వ్యాధి ఉన్న ప్రతివారూ తమ రక్తంలోని చక్కెరను అదుపులో ఉంచుకోవడం ఎంతముఖ్యమో... డయాబెటిక్ రెటినోపతిపై అవగాహన పెంచుకోవడమూ అంతే ప్రధానం. అందుకు ఉపయోగపడేదే ఈ కథనం. డయాబెటిక్ రెటినోపతి అంటే ఏమిటో తెలుసుకునే ముందుగా... అసలు మనకు చూడటం అన్న ప్రక్రియ ఎలా సాధ్యమవుతుందో అర్థం చేసుకుందాం. మన కంటి వెనక భాగంలో రెటీనా అనే తెర ఉంటుంది. మనకు కనిపించే దృశ్యం దీనిపై తలకిందులుగా పడుతుంది. అక్కడి నుంచి ఆ ఇమేజ్ మెదడుకు చేరడం వల్ల మనకు చూడటం అనే ప్రక్రియ సాధ్యమవుతుంది. కంటికి వెనక ఉన్న రెటినా తెరకు అత్యంత సన్నటి రక్తనాళాల (క్యాపిల్లరీస్) ద్వారా రక్తం సరఫరా అవుతుంటుంది. డయాబెటిస్ నియంత్రణ లేనివారిలో ఈ క్యాపిల్లరీస్ ఉబ్బడం జరుగుతుంది. దీన్నే మైక్రో అన్యురిజమ్ అంటారు. కొందరిలో క్యాపిలరీస్ మూసుకుపోతాయి. క్యాపిలరీస్ మూసుకుపోయినప్పుడు రెటినాకు కావాల్సిన పోషకాలు, ఆక్సిజన్ అందవు. అప్పుడు రెటీనా సరిగా పనిచేయదు. మైక్రో అన్యురిజమ్స్ లీక్ అయినప్పుడు ఎగ్జుడేట్స్ అనే పదార్థం రెటినాలో పేరుకుపోతుంది. దీనివల్ల రెటినా ఉబ్బుతుంది. ప్రధానంగా మాక్యులా అనే మధ్యభాగంలో ఈ ఉబ్బు ఎక్కువగా ఉంటుంది. దీన్నే డయాబెటిక్ మాక్యులార్ ఎడిమా అంటారు. రక్తనాళాలు మూసుకుపోయినవారిలో అసాధారణమైన అవాంఛిత కొత్తరక్తనాళాలు పెరుగుతాయి. ఈ కొత్త రక్తనాళాల నుంచి మాటిమాటికీ రక్తస్రావం జరుగుతుంటుంది. ఈ రక్తం రెటినాలోనూ, విట్రియస్ అనే జెల్‌లోనూ స్రవిస్తుంది. దీనివల్ల అకస్మాత్తుగా చూపు తగ్గిపోతుంది. ఈ రక్తస్రావం రెటినాలోగానీ, విట్రియస్‌లో గానీ కొంతకాలం అలాగే ఉంటే రెటినా ఊడే ప్రమాదం ఉంది. దీన్నే 'రెటినల్ డిటాచ్‌మెంట్' అంటారు. క్రమేణా ఈ కొత్తరక్తనాళాలు కంటి ముందుభాగానికి (యాంగిల్ ఆఫ్ ది యాంటీరియర్ ఛేంబర్) వచ్చినప్పుడు నియోవాస్క్యులార్ గ్లకోమా అనే ప్రమాదకరమైన గ్లకోమా వస్తుంది. రెటినల్ డిటాచ్‌మెంట్ వల్లగానీ లేదా గ్లకోమా వల్లగానీ చాలామంది తమ చూపును పూర్తిగా కోల్పోతారు. అయితే డయాబెటిక్ రెటినోపతి లక్షణాలు మొదటి దశలో కనిపించవు. ఇలాంటి అసాధారణ, అవాంఛిత రక్తనాళాల నుంచి రక్తస్రావం అయి, అది కంటిలోని విట్రియస్ అనే జెల్లీలోకి స్రవించినప్పుడు ఈ కండిషన్‌ను తొలిసారి గుర్తించడం సాధ్యమవుతుంది. తర్వాత కంటి ముందు నల్లటి చుక్కలు తేలుకుంటూ పోతున్నట్లుగా, అల్లుకుపోతున్నట్లుగా కనిపిస్తుంటాయి. ఆ తర్వాత మెల్లమెల్లగాగానీ లేదా ఒక్కోసారి అకస్మాత్తుగా గాని కంటిచూపు పోవచ్చు. డయాబెటిస్ ఉంటే తరచూ కంటి పరీక్ష తప్పదు. పైన పేర్కొన్న పరిస్థితులను నివారించుకోవడం కోసం డయాబెటిస్ ఉన్నవారు కనీసం ఆర్నెల్లకొకసారి అయినా లేదా కంటి వైద్యుడు సూచించిన ప్రకారం కంటి పరీక్షలు చేయించుకోవాలి. మనం పైన చెప్పుకున్న అవాంఛిత పరిణామాలను తొలిదశలోనే గుర్తించి, తగిన చికిత్స చేస్తే చూపు కోల్పోయే ప్రమాదం ఉండదు. సాధారణంగా రెటినోపతి సమస్య ఉన్నవారికి ఫండస్ ఫొటో, ఓసీటీ పరీక్ష, ఫ్లోరెసిన్ యాంజియోగ్రఫీ అనే పరీక్షలు చేసి, రెటినోపతి ఏ దశలో ఉందో నిర్ధారణ చేస్తారు. ఫండస్ ఫొటో ద్వారా స్టేజ్‌తో పాటు... మొదటిసారి పరీక్షించినప్పుడూ, ఆ తర్వాతి విజిట్స్‌లోనూ తేడాలు గమనిస్తారు. ఓసీటీ పరీక్షలో రెటినా ఎంతగా మందం అయ్యింది అనే విషయం తెలుస్తుంది. యాంజియోగ్రఫీలో కొత్తరక్తనాళాలు, రెటినాలో జరిగే రక్తసరఫరా (రెటినల్ సర్క్యులేషన్) గమనిస్తారు. డయాబెటిస్ ఉన్నవారు ఎవరైనా సరే... కనీసం ఆర్నెల్లకోసారి లేదా తమ కంటిడాక్టరు సూచించిన వ్యవధుల్లో తరచూ తప్పనిసరిగా పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. ఇలాంటి జాగ్రత్తలతో చూపును జీవితాంతం పదిలంగా కాపాడుకోవడం సాధ్యమవుతుందని గుర్తుంచుకోవాలి. చికిత్స డయాబెటిక్ రెటినోపతిలో కంటికి జరిగిన నష్టాన్ని బట్టి అనేక రకాల చికిత్సలు చేయాల్సిరావచ్చు. ఉదాహరణకు లేజర్ ఫొటో కోయాగ్యులేషన్ అనే ప్రక్రియ ద్వారా లీకేజీలను అరికడతారు. ఇది గోల్డ్‌స్టాండర్డ్ చికిత్స. ఈ ప్రక్రియలో అసా ధారణంగా, అవాంఛితంగా పెరిగిన రక్తనాళాలనూ తగ్గిస్తారు. మ్యాక్యులార్ ఎడిమా ఉన్నవారికి యాంటీవెజ్ ఇంజెక్షన్ల ద్వారా రెటినా వాపును తగ్గిస్తారు. అడ్వాన్స్‌డ్ రెటినోపతి ఉన్నవారికి, విట్రియస్ హేమరేజీతో పాటు రెటినల్ డిటాచ్‌మెంట్ ఉన్నవారికి మైక్రో విట్రియో రెటినల్ సర్జరీ నిర్వహిస్తారు.




## ఉపసర్పంచ్ కు
# ఘనంగా సన్మానంలి

**బిగ్రామా సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తాం - ఉప సర్పంచ్ రాచినేని శ్రీనివాసులుబి**



**పల్లెవెలుగు వేంపల్లె :** వేంపల్లె మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ రాచినేని శ్రీనివాసులను ఘనంగా సన్మానించారు. గురువారం స్థానిక తన స్వగృహంలో పట్టణంలోనీ శ్రీరామ్ నగర్ వీధికి చెందిన వైఎస్సార్‌సీపీ యువ నాయకులు ఆయనకు ప్రత్యేక శాలువ కప్పి పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ రాచినేని శ్రీనివాసులను మాట్లాడుతూ గ్రామ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానన్నారు. అలాగే వేంపల్లె పంచాయతీ పరిధిలోని ఎటువంటి సమస్యలైన తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే వాటిని పరిస్కరించేలా చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే తనకు ఏకగ్రీవంగా ఎన్నుకునందుకు గ్రామ ప్రజలకు, వార్డు సభ్యులకు జడ్పీటీసీ ఎమ్. రవి కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. అలాగే కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి నాయకత్వంలో వేంపల్లె గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం సమిష్టిగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి కసిరెడ్డి ఆదినారాయణ రెడ్డి, విధ్యార్థి కన్వీనర్ బండి కేశవ, పెద్దోడు, ఉప్పు శీను, కిషోర్ బాబు, చిన్నోడు, అనిల్ కుమార్, గుంపు మల్లీ, నాగేంద్ర, కుమార స్వామి, సురేష్, విశ్వనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగిన వ్యాక్సిన్ కార్యక్రమం



ఉత్సాహంగా పాల్గొన్న పోలీస్ సిబ్బంది. అపోహలు వద్దని సూచించిన జిల్లా ఎస్.పి శ్రీ కే.కే.ఎన్ అన్బురాజన్ ఐ.పి.ఎస్ జిల్లా లోని వివిధ పట్టణాల్లోని ఏరియా ఆసుపత్రు లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో, కడప నగరంలో ని పాత రిమ్స్, పోలీసు సంక్షేమ వైద్యశాల, ఉమేష్ చంద్ర కల్యాణ మండపంలో మొత్తం 10 కేంద్రాల్లో పోలీసు అధికారులు, సిబ్బందికి రెండో రోజు కూడా కోవిడ్ టీకా ను వేశారుప్రస్తుతం టీకా వేయించుకున్న కేంద్రంలోనే 28 రోజుల తర్వాత రెండవ మరియు చివరి డోసు టీకా తప్పనిసరిగా వెయించుకోవాలని ఏ.ఆర్ అదనపు ఎస్.పి రిషికేశవ రెడ్డి సూచించారు. పోలీసు సంక్షేమ వైద్యశాల లో ఏ.ఆర్ డి.ఎస్.పి రమణయ్య, పోలీసు వైద్యశాల డాక్టర్ సమీరా, ఆర్.ఐ. జార్జి, ఆర్.ఎస్.ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రక్షక భటులకు రక్షణ టీకా

## ఓఎస్డీ చౌడేశ్వరికి వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

**ఒంగోలు , పల్లెవెలుగు:** పోలీసులకు కొవిడ్ వ్యాక్సినేషన్ జిల్లా వ్యాప్తంగా బుధవారం ప్రారంభమైంది. ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ జిల్లా పోలీసు కార్యాలయంలోని మెడికల్ యూనిట్‌లో వ్యాక్సిన్ వేయించుకుని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో పనిచేస్తున్న సిబ్బంది కోసం పోలీస్ క్లినిక్‌లో వ్యాక్సినేషన్ కేంద్రాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా 29 కేంద్రాలను ఏర్పాటు చేశారు. అన్ని పోలీస్ స్టేషన్లలోని సిబ్బంది వారి సమీప కేంద్రాల్లో వ్యాక్సిన్ వేయించుకునేలా ఏర్పాట్లు చేశారు. అదనపు ఎస్పీ బి.రవిచంద్ర, ఓఎస్డీ కె.చౌడేశ్వరి, ఏఆర్ అదనపు ఎస్పీ టి.శివరెడ్డి, ఆర్‌ఐలు, అధికారులు కొవిడ్ వ్యాక్సిన్ వేయించుకున్నారు కరోనా పాజిటివ్ కేసుల్లేవు. ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలో బుధవారం నాటికి 34,740 మందికి కొవిడ్ టీకాలు వేయడం పూర్తయింది. పోలీసు సిబ్బంది కోసం నగరంలో నాలుగు కేంద్రాలు ఏర్పాటు చేశారు. బుధవారం మొత్తం 2681 మందికి టీకాలు వేశారు. ఇదిలా ఉండగా జిల్లాలో కొత్తగా పాజిటివ్ కేసులు నమోదు కాలేదు. 458 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుతానికి జిల్లాలో 38 క్రియాశీలక కేసులుండగా, వారిలో 8 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. లబ్ధిదారులకు ముందస్తు సమాచారం. ప్రోగ్రాం, టెరిటోరియల్ అధికారులతో డీఎంహెచ్‌వో డాక్టర్ పి.రత్నావళి బుధవారం సమావేశం నిర్వహించారు. కొవిడ్ టీకా గురించి వివరాలు తెలుసుకున్నారు.



లబ్ధిదారులకు ముందస్తు సమాచారం ఇచ్చి వ్యాక్సిన్ వేయించుకునేలా చూడాలన్నారు. అనంతరం కీటకజనిత వ్యాధులపై సమీక్ష నిర్వహించారు. ఒంగోలు, మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కంభం కేంద్రాలకు దోమతెరలు వచ్చాయని, వాటిని త్వరగా పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో డబ్ల్యూహెచ్‌వో డాక్టర్ నీరద, సురేష్‌కుమార్, డీసీటీవో వెంకటేశ్వర్లు, పద్మజ, పద్మావతి పాల్గొన్నారు.

# కంప్యూటర్ల తయారీకి ఊతం

**పీఎల్‌ఐ పథకం కింద రూ.7,350 కోట్ల ప్రోత్సాహకాలు**

**పీసీ, లాప్‌టాప్, టాబ్లెట్, సర్వర్ల తయారీకి వర్తింపు**

**4 ఏళ్లలో రూ.3.26 లక్షల కోట్ల ఉత్పత్తుల తయారీ**

**1.80 లక్షల ఉద్యోగాల కల్పనకు దోహదం**

**న్యూఢిల్లీ:** దేశంలో పర్సనల్ కంప్యూటర్లు, సర్వర్లు, టాబ్లెట్ పీసీ, లాప్‌టాపల తయారీకి ఊతమిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల (పీఎల్‌ఐ) పథకం కింద ఐటీ హార్డ్‌వేర్ ఉత్పత్తుల పరిశ్రమకు రూ.7,350 కోట్ల ప్రోత్సాహకా లందించేందుకు కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదం తెలిపింది. కేబినెట్ సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర ఐటీ, సమాచార శాఖమంత్రి రవిశంకర్ ప్రసాద్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ కొత్త పథకం కింద వచ్చే నాలుగేళ్లలో ఐటీ హార్డ్‌వేర్ ఇండస్ట్రీ రూ.3.26 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తులను తయారు చేయడంతో పాటు రూ.2.45 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తులను ఎగుమతి చేయగలదని ప్రభుత్వం అంచనా. అంతేకాదు, కొత్తగా 1.80 లక్షల ఉద్యోగాల కల్పనకు ఈ పథకం దోహదపడనుందని కేంద్రం భావిస్తోంది. ఐటీ



హార్డ్‌వేర్ ఉత్పత్తుల తయారీలో భారత్‌ను ప్రపంచ హబ్‌గా చేయాలన్నదే ఈ పథకం లక్ష్యం. ఈ పథకం కింద నాలుగేళ్ల పాటు ఐటీ హార్డ్‌వేర్ కంపెనీలు దేశీయంగా తయారు చేసిన ఉత్పత్తుల నికర అమ్మకాల పెరుగుదల (2019–20 సంవత్సరం ఆధారంగా)ను బట్టి కేంద్రం 4–1 శాతం మేర ప్రోత్సాహకాలు అందించనుంది. ప్రధానంగా 5 అంతర్జాతీయ కంపెనీలు, 10 దేశీయ తయారీదారులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నాయి. దేశంలో టెలికాం పరికరాల తయారీని ప్రోత్సహించేందుకు గత వారం కేంద్రం రూ.12,195 కోట్ల పీఎల్‌ఐ పథకాన్ని ప్రకటించింది. మొబైల్ ఫోన్ల తయారీరంగానికి గత ఏడాదిలోనే ఈ ప్రోత్సాహకాలు కల్పించింది.

## పసిబిడ్డలను అనాథలను చేయకండి



**పల్లెవెలుగు,కడప:** ఊయలను ఉపయోగించుకోండిలి సీడీపీఓ శ్రీలత, మునిసిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి, ఆర్. టీ. సి డిపో మేనేజర్ రఘు రామ్ పులివెందుల పట్ట ణం లోని ఆర్.టీ. సి బస్టాండ్ నందు పులివెందుల ఐసీడీస్ ఆధ్వ ర్యంలో ఊయ లను ఏర్పా టు చేయడం జరిగింది. పసిబిడ్డలను వద్దు అనుకుని చెత్త కుప్పలలో, ముళ్ల పొదలలో విసిరి వేసి పోతున్న సంఘటనలు రోజు రోజుకు పెరిగిపోతుండటం తో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐసీడీస్ వారు గురువారం ఏర్పాటు చేసిన ఊయలను స్థానిక బస్టాండ్ ఆవరణలో ఐసీడీస్ సీడీపీఓ శ్రీలత, మునిసిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి, ఆర్.టి.సి డిపో మేనేజర్ రఘురామ్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు పెట్టడం జరిగిందిలి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పసి బిడ్డలను వద్దు అనుకునే వారు చెత్త కుప్పలలో, ముళ్ల పొదలలో వేసి ఊపిరి తీయకుండా... ఈ ఊయల లో పెట్టినట్టు అయితే అలాంటి పసి బిడ్డలను స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తీసుకుని వెళ్లి శిశు గృహలలో ఉంచి వారి యోగ క్షేమాలు చూసుకుంటుంది అని, వారి ఎదుగుదల ను పూర్తిగా ప్రభుత్వం తీసుకొంటుంది అని, పిల్లలు దత్తతకు కావాలి అనుకునే వారికి అక్కడ చట్టపరంగా దత్తత కు ఇవ్వడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఐసీడీస్ సూపర్ వైజర్ భారతి, ఆర్. టి. సి సిబ్బంది, సేవాసమితి సభ్యులు రాఘవేంద్ర రెడ్డి, చాంద్ బాషా, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలపై రైతులకు శిక్షణ



**పల్లెవెలుగు, రుద్రవరం:** మండలంలోని ఆలమూరు గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద ఆత్మ ఆధ్వర్యంలో ఉద్యాన పంటల సాగుపై రైతులకు ఉద్యాన శాఖ అధికారులు గురువారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మహా నంది పరిశోధన తాళం శాస్త్రవేత్త ఠాగూర్ నాయక్ బొప్పాయి సాగు చేసే రైతులకు బొప్పాయి లో వచ్చే చీడపీడల నివారణపై బొప్పాయి రింగ్ స్పాట్ వైరస్, మో జాయిన్, పండుఈగ, పిండినల్లి వంటి వైరస్ ల నిర్మూలన పై రైతులకు వివరించారు. ఆత్మ బిటిఎం ( బ్లాక్ టెక్నాలజీ ) మేనేజ్మెంటు ఉమా మహేశ్వరి క్యాబేజీ లో వచ్చే రెక్కల పురుగు నివారణ పై జీవ నియంత్రణ పద్ధతులను ఉపయోగించి రెక్కల పురుగు ను నివారించుకోవచ్చుని రైతులకు వివరించారు. ఉద్యాన వన శాఖ అధికారి శ్రీధర్ పసుపు సాగు తో పాటు పలు ఉద్యాన పంటల పై ఉద్యాన పథకాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఫణి రాజశేఖర్ రైతులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి చేస్తాం



**తుగ్గలి, పల్లెవెలుగు:** ప్రజాసేవే తమ లక్ష్యంగా ప్రజలకు నిస్వార్థంగా ప్రజా రంజకమైన పాలనను అందిస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని శాలివాహన ఫెడరేషన్ రాష్ట్ర మాజీ ఛైర్మన్ తుగ్గలి నాగేంద్ర ప్రజలకు భరోసానిచ్చారు. ఈనెల 17న నిర్వహించిన స్థానిన సంస్థల 'గ్రాపంచాయితీ' ఎన్నికల్లో తన మద్దతుదారుడైన రామాంజినేయులును స్వతంత్ర 'సర్పంచు' అభ్యర్థిగా తుగ్గలి గ్రామ పంచాయితీ నుంచి ఎన్నికల బరిలో నిలబెట్టి గతంలో ఎన్నడు లేని విధంగా రికార్డులను బద్దలు కొట్టి చారిత్రాత్మకంగా 997 ఓట్లు మెజార్టీతో (దాదాపు వెయ్యి) సర్పంచుగా రామాంజినేయులను అత్యధిమైన భారీ మెజార్టీతో గెలిపించుకోవడంతో పాటు 12వార్డులలో 11వార్లును కైవసం చేసుకున్న వ్యక్తిగా నేడు చరిత్రలో నిలిచారు. ఈనేపథ్యంలో గురువారము స్థానిక గ్రామ సచివాలయులంలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయితీ నూతన పాలక వర్గం సభ్యుల ప్రమాణ స్వీకార మహెూత్సవానికి ముఖ్య అథిథులుగా తుగ్గలి నాగేంద్రతో పాటు ఆయన సతీమణి మాజీ జెడ్పీటీసీ సభ్యులు వరలక్ష్మి, తమ కుమారుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈసందర్భంగా తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ తమ కుటుంబంపై ఉన్న నమ్మకంతో ప్రజలు తన మద్దతుదారుడైన రామాంజినేయలును 'సర్పంచుగా' అత్యధికమైన మెజార్టీతో గెలిపించి తమకు పట్టం కట్టిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి నాగేంద్ర సోదరులు వరప్రసాద్, మాజీ వైఎస్ ఎంపీపీ విజయభాస్కర్తో పాటు అల్లాబాకాష్, మాజీ కో-అప్షన్ మెంబర్ ఇస్మాయిల్, పంచాయితీ కార్యదర్శి గోపాల్, విఆర్వో నాగేంద్ర పాల్గొన్నారు.

# ఘనంగా పాలకవర్గం ప్రమాణ స్వీకారం











**తుగ్గలి, పల్లెవెలుగు:** ఇటీవల నూతనంగా ఎన్నికైన రాతన గ్రామంలో ఆ గ్రామ పంచాయితీ సర్పంచుగా రాచప్ప ఆ గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మోహన్రెడ్డి, ఉమామహేశ్వరెడ్డి ఆధ్వర్యంలో అలాగే కమడకుంట్లలో ఆ గ్రామ పంచాయితీ సర్పంచుగా సయ్యద్ మస్తాన్భీ ఉశేనాపూరం గ్రామానికి చెందిన సిపిఐ మండల సహాయ కార్యదర్శి సుల్తాన్ ఆధ్వర్యంలో మరియు ఉప్పర్లపల్లిలో ఆ గ్రామ పంచాయితీ సర్పంచుగా కనికిరెడ్డి ప్రభాకర్రెడ్డి, ఆ గ్రామానికి చెందిన వైసీపీ జిల్లా ఐటివింగ్ సెక్రటరీ కనికిరెడ్డి సురేంద్రనాథ్రెడ్డి ఆధ్వర్యంలో అలాగే మీటేతాండ గ్రామ పంచాయితీ సర్పంచుగా రమావత్ బాలమ్మ ఆ గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు రామానాయక్, భీమానాయక్ ఆధ్వర్యంలో మరియు సూర్యతాండ గ్రామ పంచాయితీ సర్పంచుగా శంకరమ్మ ఆ గ్రావమానికి చెందిన టీడీపీ నాయకులు లక్ష్మినాయక్, దీప్లానాయక్, తిరుపాల్నాయక్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాలకు సంబందించిన గ్రామ సచివాలయాల్లో పంచాయితీ కార్యదర్శుల సమక్షంలో సర్పంచులతో పాటు వార్డు సభ్యులందరు ప్రమాణ స్వీకారం చేసి తమ బాధ్యతలను చేపట్టారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు శిన, వెంకటరమణ, శ్రీనివాసులు, విఆర్వోలు వెంకన్న, స్వామి, రవి, రాతన ఎర్రిస్వామి, నాగరాజు, చాంద్బాషా, సిపిఐ మండల కార్యదర్శి రోళ్లపాడు వెంకటేష్, మస్తాన్, బోజ్జులు, మాజీ సర్ప,చు పక్కిరప్ప, ఉప్పర్లపల్లి రాంజినేయులు, సత్యానారాయణ, టీడీపీ నాయకులు రామునాయక్, బీసీ వెంకటస్వామి, మాజీ సర్పంచు శీనప్ప మరియు గ్రామ సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధే తమ లక్ష్యం



**తుగ్గలి, పల్లెవెలుగు:** నియోజకవర్గ అభివృద్ధే తమ లక్ష్యమని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ తనయుడు రామ్మోహన్రెడ్డి అన్నారు. గురువారము మండలంలోని జి.ఎర్రగుడి గ్రామ సచివాలయంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన జి.ఎర్రగుడి గ్రామ పంచాయితీ సర్పంచు వరలక్ష్మితో పాటు చిగర్లగుట్టతాండ గ్రామ పంచాయితీ సర్పంచు బనావత్ లక్ష్మి తమ వార్డుల పాలకవర్గ సభ్యులందరు కలసి అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేసి తమ బాధ్య తలను స్వీకరించారు. ఈకార్యక్రమానికి మూఖ్య అతిథులుగా ఎమ్మెల్యే తనయుడు రామ్మో హన్రెడ్డితో పాటు మాజీ జెడ్పీటీసీ, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాటిల్ జగన్నాధరెడ్డి, మండల కన్వీనర్ జిట్టా నాగేష్యాదవ్ ఆయన సతీమణి పత్తికొండ వ్యవసాయ మార్కెట్యార్డు ఛైర్మన్ జిట్టా లక్ష్మిదేవి, వైసీపీ జల్లా సమితి సభ్యులు రామచంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీరంగడు, మాజీ జెడ్పీటీసీ నారాయణనాయక్, సిపియం నాయకులు భాస్కర్రెడ్డి, పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ, విఆర్వో స్వామి పాల్గొన్నారు.

# భారత్ బంద్ను విజయవంతం చేయండి



**పల్లెవెలుగు, బనగానపల్లె :** నియోజకవర్గంలో రైతు పండించే పంటకు గిట్టుబాటు ధర కల్పించడం మానేసి రైతు పండించిన పంటను కార్పొరేట్ కు అమ్మడం కేంద్ర ప్రభుత్వానికి మంచి పద్దతి కాదని హైకోర్టు అడ్వకేట్ గాలేసాహెబ్ అల్లిహుస్సేన్ పేర్కొన్నారు. గడిచిన 5 సంవత్సరాల నుంచి పండించిన పంటలకు గిట్టబాటు ధరలు లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే ఆసరాగా ఉండవలసిన కేంద్రప్రభుత్వం రైతుల మీద లాఠీ చార్జీలు చేస్తుంటే అసలు మనదేశం లో రాజ్యాంగం ఉందా అని అల్లిహుస్సేన్ తెలిపారు. చెట్టుమీది ఆకులు రాలినట్టు ఈ భారతావనిలో రైతులు అప్పులపాలు అయ్యి రాలుతూ ఉంటె కార్పొరేట్ లకు రైతులను బానిసలు చేయడం రాబోవు దినాలలో దేనికి సంకేతమో తెలుపాలని కేంద్ర ప్రభుత్వాన్ని అల్లి హుస్సేన్ కోరారు. రైతు రుణమాఫీ చేయానికి ముందుకు రాణి ప్రభుత్వం కార్పొరేట్ లు బ్యాంకు లో చేసిన అప్పులను మాఫీ చేయడం దేనికి సంకేతమో తెలుపాలని అల్లిహుస్సేన్ కోరారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేక ధోరణి చేస్తున్న నేపథ్యం లో ప్రతి పౌరుడు భారత్ బంద్లో పాల్గొనాలని అల్లిహుస్సేన్ తెలిపారు. ఈ బంద్ భారత ప్రభుత్వం అసమర్థ పాలనకు నిదర్శనం అని అల్లిహుస్సేన్ తేలిపారు. ఈ కార్యక్రమం లో తిరుపాల్, ప్రేమ్ కుమార్, మనోహార్, బాలసుబ్రమణ్యం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# మూఢ నమ్మకాలను రూపుమాపాలి -జనవిజ్ఞాన వేదిక



**పల్లెవెలుగు, ప్యాపిలి:** సమాజంలో మూఢ నమ్మకాలను రూపుమాపాలని,నవ సమాజ స్థాపన కోసం శాస్త్రీయదృక్పథంతో జనవిజ్ఞాన వేదిక ప్రజల ముందుకు తీసుకొని వెళ్తుందని జనవిజ్ఞాన వేదిక నాయకులు నర సింహారెడ్డి,సర్వజ్ఞ మూర్తి,శాంతి ప్రియ అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా ప్యాపిలి పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,పి ఆర్ పల్లి,హుస్సేనాపురం, ఏనుగు మర్రి,చిన్న పూదిళ్ల,వెంగలాం పల్లి తదితర ఉన్నత పాఠశాలల్లో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక నాయకులు మాట్లాడుతూ సమాజంలో సాంప్రదాయం పేరుతో సాంఘిక దురాచారాలు శాస్త్రీయ బద్ధమైన రీతిలో దూరం చేసే బాధ్యత ప్రతి ఒకరిపై ఉందన్నారు.మానవ జాతి మనుగడకు సైన్స్ ఎంతో అవసరమని అన్నారు.విద్యార్థులు ప్రశ్నించే గుణం అలవర చుకొని అన్వేషణ,అభివృద్ధి పైన అవగాహన ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణు మాధవ,రఘు నాయక్,చంద్ర మోహన్,కృష్ణ నాయక్,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు .

# నేడు పెట్రోలు బంకుల ఎదుట వామపక్షాల నిరసనలు



**పల్లెవెలుగు, బనగానపల్లె:** కేంద్ర ప్రభుత్వం పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు వరసగా పెంచుతూ ప్రజలపై భారాలు వేస్తోంది. కేంద్ర ప్రభుత్వం యొక్క ధరల విధానానికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఫిబ్రవరి 26వ తేది శుక్రవారం ఉదయం 11.00 గంటల నుండి 12.00 గంటల వరకు జిల్లా వ్యాపితంగా పెట్రోలు బంకుల ముందు నిరసనలలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనవలసిందిగా వామపక్ష పార్టీల నాయకులు కె. ప్రభాప్రభాకర రెడ్డి, ( సిపిఎం జిల్లా కార్యదర్శి), ఎం. నాగన్న (ఎస్ యు సి ఐ), గోవిందు (సిపిఐ) విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వామపక్ష పార్టీల సమావేశం సుందరయ్య భవనంలో సిపిఎం జిల్లా నాయకులు రామాంజనేయులు అధ్యక్షతన జరిగింది. కేంద్ర ప్రభుత్వం యొక్క ధరల విధానం సామాన్య,మధ్య తరగతి ప్రజల నడ్డివిరిచేలా ఉందని వారు అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలుగా ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం సామాన్యులపై భారాలు మోపుతోందని అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో కదిలి కేంద్ర ప్రభుత్వ వైఖరిని తిప్పి కొట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు రాధాకృష్ణ, నగర కార్యదర్శి ఎం. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అభ్యుదయ రైతు కంకర రామిరెడ్డి మృతి



**పల్లెవెలుగు, బనగానపల్లె:** మండలంలోని యాగంటిపల్లె గ్రామానికి చెందిన ఆధ్యాత్మికవేత్త, అభ్యుదయ రైతు కంకర రామి రెడ్డి (75) ఆక స్మాత్తుగా మృతి చెందిన సంఘటన గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. సమాచారం తెలుసుకున్న యాగంటిపల్లె కేవీకే సి బ్బంది , ప్రముఖ పారిశ్రామిక వేత్త మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు దొనపాటి యాగం రెడ్డి, సీనియర్ న్యాయవాది పరశురాం రెడ్డి, కే జి ఆర్ విద్యాసంస్థల అధినేత కంకర గుర్రెడ్డి ,కంకర రామ చంద్రా రెడ్డి ,తదితర ప్రముఖులు మృతదేహానికి నివాళులు అర్పించారు.

# ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి





**పల్లెవెలుగు ,మైదుకూరు:** ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏ.ఐ.టి.యు.సి ఆధ్వర్యంలో ఏ.పి. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని శ్రీ శక్తి సభా భవనంలో జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పి. శ్రీరాములు ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి కామ్రేడ్ ఏ.వి. శివరామ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తాం అని చెప్పిన ప్రభుత్వం వారికి ఇచ్చే నెల వారి జీతాలను కూడా సక్రమంగా ఇవ్వడం లేదని, కార్మికులకు సంబంధించిన ఈ.ఎస్.ఐ , పీ.ఎఫ్. పెండింగ్ డబ్బులు కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని, మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఏ.వి.శివరామ్, అధ్యక్షుడిగా గవ్వల సుబ్బయ్య, కార్యదర్శిగా పి.వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులుగా జర్నియా, కే.చంద్ర, సహాయ కార్యదర్శులు గా జి.సాయి,చొక్కం శ్రీనివాసులు, కోశాధికారిగా ఎస్. మహమద్ అలీ, కార్యవర్గ సభ్యులుగా బి.రాజారావు, బాలనరసింహులు, రవీంద్రబాబు, ప్రతాప్, ఎం.సురేష్,బి.వి.పుల్లయ్య లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బి.పీరయ్య ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు బి.వి.బాలాజీ, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి ఆటోలు నడప వద్దని కరపత్రాల పంపిణీ



**పల్లెవెలుగు, కడప బ్యూరో :** మద్యం సేవించి ఆటోలు నడప వద్దని ప్రముఖ న్యాయవాది అమీన్ పీర్ అన్నారు. పట్టణంలోని ఏడు రోడ్ల కూడలి వద్ద ఆటో డ్రైవర్ లకు కరపత్రాలు పంచుతూ మద్యం తాగి ఆటోలు నడప రాదని ఇలా నిర్లక్ష్యంగా మద్యం తాగి వాహనం నడిపితే మీ ప్రాణాలతో పాటు ప్రయాణీకుల ప్రాణాలకు ప్రమాదం కలుగుతుందని మిమ్మల్ని నమ్ముకున్న కుటుంబం రోడ్డు పాలవుతుందని వివరిస్తూ ఆటో డ్రైవర్లకు కరపత్రాలు అందించారు. పట్టణంలోని రాయల్ రషీద్ సంస్థ వారు ఈ కరపత్రాలను ప్రచురించారు. ఈ కరపత్రాలను ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు కూడా ఆటో డ్రైవర్లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాయల్ రషీద్ సంస్థ అధ్యక్షులు అబ్దుల్ షేక్ రాయల్ పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**పల్లెవెలుగు , చాగలమర్రి :** మండలంలోని గొడెగనూర్‌లో కంటి వెలుగు కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సంజీవరాయుడు,వైసిపి నాయకులు పత్తి నారాయణలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణులు వేణుగోపాల్ సుమారు 50 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 45 మందికి కంటి అద్దాలకు ప్రతి పాదనలు పంపినట్లు వైద్యులు పేర్కొన్నారు. అనంతరం ఆలమూరు క్లస్టర్ వైద్యాధికారి వినయ్ మాట్లాడుతూ 60 సంవత్సరాల పైబడిన వారికే కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలను ఉచితంగా ప్రభుత్వం అందజేస్తుందన్నారు. అలాగే 26న డి. వనిపెంట గ్రామంలో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బందిమనోహర్, విజయకుమారి, రాణి,అనిత,చెంచులక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటిముందుకే రేషన్ బియ్యం



**పల్లెవెలుగు ,బనగానపల్లె :** మండలంలో జోలపురం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నలలో ఆణిముత్యం లాంటి పథకం ఇంటివద్దకే నిత్యావసర సరుకుల పంపిణి కార్యక్రమం. మహిళలు కొందరు వృద్దులు నెత్తిమీద 25కేజీలు 30,35కేజీల ఇలా రేషన్ కార్డులో వున్న విదంగా రేషన్ వేయించుకొని నెత్తిమీద పెట్టుకొని వెళుతుంటే ఆనాటి పాదయాత్రలో చూసి చెలించిన జగనన్న ఇంటివద్దకే రేషన్ సరుకుల పంపిణి చేస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది. దాన్లో బాగంగా ఇంటివద్దకే వెళ్లి ప్రజలకు రేషన్ అందించడం జరిగింది. గురువారం ఇంటివద్దకే వెళ్లి ప్రజలకు రేషన్ బియ్యం అందించడం జరిగింది తాసిల్దార్ ఆల్ఫ్రెడ్ ప్రారంభించి లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వీఆర్వోలు నారాయణ రెడ్డి మహానంది సుబ్బారెడ్డి డీలర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.


## ఆధునిక వ్యవసాయ విధానాన్ని పాటించండి



**పల్లెవెలుగు, మహానంది :** ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారెడ్డి బొల్లవరం గ్రామంలో జరిగిన రైతు సదస్సులో ఆయన పేర్కొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయ పద్ధతులను మార్చుకొని ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని కోరారు .రైతులు సాధారణంగా వరి పంటను వేస్తున్నారని దానికి బదులుగా మెట్ట పంటలు వేసుకొని ఆదాయం పొందవచ్చని సూచించారు .వరి పంటలో సరైన నీటి యాజమాన్య పద్ధతులు పాటించి చీడపీడల నివారణ కోసం కొన్ని ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు .నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని రసాయనిక ఎరువులుబదులు జీవన ఎరువులు వాడాలని రైతులకు సూచించారు .వరిలో ముఖ్యంగా నంద్యాల సోనా7తో పాటు రబీ సీజన్లో సన్న రకాలను వేసుకోవాలని సూచించారు .మెట్ట పంట వేసే రైతులు ముఖ్యంగా ఇటీవల విడుదలైన అధిక దిగుబడులు ఇచ్చే మినుము టి పి జి 104 రకం 70 రోజుల్లో పంటకు వస్తుంది అని జి బి జి రకం మినుము 65 నుండి 70 రోజులు పంట కాలం పూర్తవుతుందని అధిక దిగుబడులు వస్తాయని పేర్కొన్నారు .శనగలు వేసే రైతులు ఎం బి ఎఫ్ జి 47 మరియు 49 రకాలను సాగు చేయడం వల్ల ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని దిగుబడి పెరగడంతోపాటు మిషన్ ద్వారా పంటలనుకోత కోవచ్చని సూచించారు ..నంద్యాలలో ఉన్నటువంటి నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లో ఐపీఎల్ 2బి14 ఈ రకానికి చెందిన పెసర విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వీటిని ఉపయోగించడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని సూచించారు రకానికి చెందిన కందులను వరిచేలలో ఉండే గట్లపై నాటుకోవడం ద్వారా అంతరపంటగా లాభాలు పొందవచ్చు అన్నారు ప్రభుత్వం రైతుల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని వాడిని వినియోగించుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎఫ్ ఏ సి ఏవో రవి ప్రసాద్ రెడ్డి బొల్లవరం ఏ ఈ ఓ చంద్రశేఖర్ గ్రామ రైతులు పాల్గొన్నారు .

## బిజెపి అభ్యర్థులను గెలిపించండి

**పల్లెవెలుగు, ఆళ్ళగడ్డ :** మున్సిపాలిటీ కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని బీజేపి నియోజకవర్గ ఇన్చార్జి భూమా కిషోర్ రెడ్డి కోరారు. నగర పంచాయతీ కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న మైసూర్ లక్ష్మీదేవి,గండు రామకృష్ణ తరపున ఆయన గురువారం పడకండ్ల లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ తరపున కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారిని గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో భూమా వీరభద్రా రెడ్డి,అంబటి మహేశ్వర రెడ్డి,యామా రామిరెడ్డి,మైసూర్ సిద్దయ్య, చంద్రశేఖర్ రెడ్డి, నాగిరెడ్డి పల్లె శంకర్ రెడ్డి, ముత్యాలపాడు బ్రహ్మానంద రెడ్డి,హుస్సేన్ రెడ్డి, రామకృష్ణా రెడ్డి, బంగారు షాప్ లీలాప్రకాష్, బొమ్మిరెడ్డి మోహన్ రెడ్డి, దండు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





## మెరుగైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం - సూపరిడెంట్ ఇంజనీర్ శ్రీనివాసులు

**పల్లెవెలుగు వేంపల్లె :** మండలంలో మెరుగైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ ఏకైక లక్ష్యమని జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం వేంపల్లె మండలంలోని టీ. వెలమవారిపల్లె గ్రామంలో ఉన్న 33 కేవి విద్యుత్ ఉపకేంద్రంలో 5 ఎంవిఏ సామర్థ్యపు విద్యుత్ అదనపు ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పగటిపూట 9 గంటలు నాణ్యమైన విద్యుత్ ను అంతరాయం లేకుండా అందించాలంటే ఇలాంటి ట్రాన్స్ ఫార్మర్ లు అవసరమన్నారు. కావున మండలంలో అయ్యవారిపల్లి, వేంపల్లె పట్టణంలో విద్యుత్ ఉపకేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. వచ్చే వేసవి దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వ్యవసాయ కనెక్షన్లు అధికంగా ఉండడంతో పగటి పూట 9 గంటలు విద్యుత్ సరఫరా చేయాలంటే కష్టతరంగా ఉందన్నారు. అందుకోసం విద్యుత్ ఉపకేంద్రాల్లో అదనపు సామర్థ్యం గల ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్స్ట్రక్షన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకట సుబ్బయ్య, ట్రాన్స్ ఫార్మర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు నాగరాజు, శ్రీకాంత్, రామ్మూర్తి, భాస్కర్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్లు రమేష్ రెడ్డి, శ్రావణ్ కుమార్, విద్యుత్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాముని తప్పించబోయి.. ఆటో బోల్తా వ్యక్తి మృతి





**పల్లెవెలుగు, గోనెగండ్ల:** గోనెగండ్ల మండల పరిధిలోని అల్వాల గ్రామంలో పాముని తప్పించబోయి ఆటో బోల్తా పడి వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే అలువాల గ్రామానికి చెందిన కుమ్మరి పుల్లన్న ( 45 సంవత్సరాలు) గురువారం ఉదయం 6 గంటల సమయంలో గ్రామంలో నీటి కొరత ఉన్న నేపథ్యంలో ఊరి బయట ఉన్న కాలువ దగ్గరికి వెళ్లి ఆటోలో నీరు తీసుకుని వస్తుండగా ఆటో ముందు పాము వస్తున్నది గమనించి ఆ పామును తప్పించబోయి ఆటో బోల్తా పడి మృతి చెందాడు. మృతునికి భార్య సువర్ణ , ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటన తో గ్రామంలో ఉదయాన్నే విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇంటికి పెద్దదిక్కు కోల్పోవడంతో భార్య, పిల్లల ఆర్తనాదాలు విన్న గ్రామస్తులు కన్నిటి పర్యంతం అయ్యారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## వైసిపి పార్టీ అభ్యర్థులను గెలిపించండి

### జగనన్నకు అండగా నిలవండి :ఎస్ఎంఆర్ పెద్ద బాబు




**పల్లెవెలుగు, ఏలూరు:** స్థానిక 49 వ డివిజన్ లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని వైసిపి నాయకులు ఎస్ఎంఆర్ పెదబాబు స్థానిక తంగెళ్ళమూడి కాలనీ లో ప్రారంభోత్సవం చేశారు. మాజీ కార్పొరేట కార్పొరేటర్లు మున్నుల జాన్ గురునాథ్. నేరుసు చిరంజీవులు. పాల్గొన్నారు. 49 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిగ ఉప ముఖ్య మంత్రి ఆళ్ల నాని బలపరిచిన దేవరకొండ శ్రీనివాసరావు పోటీలో ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎంఆర్ పెదబాబు మాట్లాడుతూ నవరత్నాల్లో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరికీ వాలంటరీ వ్యవస్థ ద్వారా మి ఇంటి వద్దకే వచ్చి అందిస్తున్నారన్నరు. మనమంతా జగన్మోహన్ రెడ్డి కి. వైసిపి పార్టీ విజయానికి అండగాఉండాలన్నారు. 49 డివిజన్ అభ్యర్థి దేవరకొండ శ్రీనివాసరావును అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలోపల్లా రమేష్. అలజింగి నాగరాజు. తోటరాజు. మల్లన్న. నల్లమిల్లి అనిల్. కురు కంటి ఆమోసు. వాసే జైపాల్. ఆదారి పండు. వారా సాల్మన్ రాజు. గొల్లపల్లి నాగరాజు. ఉగ్రగుల దుర్గారావు. ఆతోటి సురేష్. కొప్పరి రాము. ఎండి ఎస్ఎమ్ షరీఫ్. నత్త యోబు. కట్టా నవీన్ కుమార్. వేముల శ్రీనివాస రావు. కూచిపూడి తండ్రి జోసేఫ్. వైసిపి డివిజన్ నాయకులు. సభ్యులు. యువకులు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు


## విజయం అందించిన గ్రామస్తులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్న : సర్పంచ్ నాగమల్లేశ్వరమ్మ కుమార్



**పల్లెవెలుగు, నేతాజీ ప్రతినిధి,ఏలూరు:** దెందులూరు నియోజకవర్గం దెందులూరు మండలం గోపన్నపాలెం గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి సర్పంచ్ గా బరిలోకి దిగిన శ్రీమతి కోటే నాగమల్లేశ్వరమ్మ కుమార్ తన ప్రత్యర్థులపై 1075 ఓట్లు మెజార్టీతో అఖండ విజయం సాధించారు. విద్యావంతురాలైన నాగ మల్లేశ్వరమ్మ తన భర్త కుమార్ కాంక్షతో గ్రామస్తులు అభిలాషతో తను చేస్తున్న హెడ్ మాస్టారు ప్రభుత్వ ఉద్యోగాన్ని తృణ ప్రాయంగా పక్కన పెట్టి ప్రజాసేవకు. గ్రామ శ్రేయస్సుకు తాను సేవ చెయ్యాలనే అంకిత భావంతో ముందు కొచ్చ నన్నారు. తనను తన కుటుంబాన్ని నమ్మి కుటుంబ తోబుట్టువు గా ప్రేమించి. ఆడపడుచుగా ఆదరించి ఓట్లేసిన గ్రామంలో అన్నద మ్ములకు. అక్కాచెల్లెళ్ల కు శిరస్సు వంచి ప్రతి ఒక్కరికి పేరుపేరునా నాగ మల్లేశ్వరమ్మ కృతజ్ఞతలు తెలియజేశారు. మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా. నిరంతరం అందుబాటులో ఉంటు గ్రామంలో సమస్యల పరిష్కారంపై అహర్నిశలు శ్రమిస్తానన్నరు. ముఖ్యంగా గ్రామంలో ఎలక్ట్రిసిటీ రోడ్లు. డ్రైనేజీలు. వీధిలైట్లు. మంచి నీటి సమస్యలు తలెత్త కుండా యుద్ధ ప్రాతిపదికన ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. వేగవరం గ్రామంలో స్మశానవాటిక సమస్య ఉందని కర్మకాండలు జరిపేటప్పుడు వెలువడే దుర్వాసన. మంటల ద్వారా వ్యాపించే బూడిద వల్ల. పొల్యూషన్ వల్ల అవాంతరాలు ఏర్పడి గ్రామస్తులు అనారోగ్యాల పాలవుతున్నా రన్నరు. స్థల సేకరణ చేసి సమస్యను పరిష్కరించే మార్గం గా లేదా అధునాతన టెక్నాలజీతో బర్నింగ్ ప్రక్రియను కొనసాగించ డమా గ్రామ. బోర్డు సభ్యులతో చర్చించి పరిష్కార దిశగా పనులు కొనసాగిస్తామన్నారు. గ్రామ సచివాలయం వాలంటరీ సిబ్బంది నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నాగమల్లేశ్వరమ్మ కుమార్ ను మర్యాద పూర్వకంగా నివాసంలో కలుసుకుని పూలమ మాలలు అందించి శు భాకాంక్షలు తెలియజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ విశ్వసనీయత తో పని చేసి. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేస్తూ ప్రజల మన్ననలు పొందారన్నారు. గ్రామంలో ఏ సమస్య తలెత్తినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని. సమిష్టి కృషితో పారదర్శకంగా మనమంతా పని చేద్దామని సర్పంచ్ నాగమల్లేశ్వరమ్మ కుమార్ అన్నారు.

## భక్తులతో పూజలకున్న నరసింహస్వామి

### పార్వేట సందర్భంగా యాచకులకు అన్నదాన కార్యక్రమాలు





**పల్లెవెలుగు, రుద్రవరం:** పవిత్ర పుణ్యక్షేత్రమైన అహోబిల బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే పార్వేట లో భాగంగా రెండవ రోజు రుద్రవరం లోని పలు కాలనీలలో శ్రీ జ్వాలా నరసింహస్వామి శ్రీ ప్రహ్లాద వరద స్వామి భక్తులతో గురువారం ఘనంగా పూజలు అందుకున్నారు. మండల కేంద్రమైన రుద్రవరం లోని పడమటి వీధి లో పూజలందుకున్న ఉత్సవ మూర్తులు అక్కడినుండి పెద్దమ్మ బైలు శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం బొరుగుల పేట శివాలయం వీధి తో పాటు పలు వీధులలో పార్వేట నిర్వహిస్తూ తెలుపులపై కొలువు తీరగా పల్లకి లో కొలువుదీరిన ఉత్సవమూర్తులకు భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. గురువారం రాత్రికి అటవీ శాఖకు సంబంధించిన తెలుపు పై ఉత్సవ మూర్తులు బస చేయడం జరుగుతుందని శు క్రవారం ఉదయం అటవీశాఖ అధికారుల పూజ కార్యక్రమాల అనంతరం పారువేట పల్లకి గ్రామంలో పార్వేట నిర్వహించడం జరుగుతుందని పూజారులు తెలిపారు. పార్వేట మహోత్సవంలో పల్లకి వెంట రెవెన్యూ అధికారులు గ్రామ సేవకులు ఉంటూ ఆటు పూజారులకు ఇటు ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. పార్వేట లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పల్లకి వెంట పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## అగ్ని ప్రమాదంలో గడ్డివాము దగ్ధం





**పల్లెవెలుగు, ప్యాపిలి:** మండల పరిధిలోని రామకృష్ణ పురం గ్రామంలో గురువారం అగ్ని ప్రమాదంలో గడ్డివాము దాద్దం అయిన సంఘటన చోటు చేసుకుంది .గ్రామస్థులు వెంటనే అగ్నిమాపక కేంద్ర నికి సమాచారం ఇచ్చారు . అగ్నిమాపక సిబ్బంది గ్రామనికి చేరుకున్న సారికే గడ్డి వాము కలిపోయింది .గ్రామ నికి చెందిన చాకలి రాముడు గడ్డి వాము గురించారు . రైతు చాకలి రాముడు తమ పోలంలో గడ్డి వాము నిర్వహించుకున్నాను అగ్ని ప్రమాదం సంబంధించినది. సుమారు 40వేల వరకు నష్టపోయిన ని రైతు చాకలి రాముడు ప్రభుత్వం అదుకొవాలని రైతు వాపోయారు .

పల్లెవెలుగు



# ఆదరించారు... అభివృద్ధి...'ఫలాల'..నందజేస్తా...!!

➡రాజకీయాలు....'కొత్తే'...కావొచ్చు...'స్థానిక'...'సమస్యల'పై..'అవగాహ'నుంది ➡'డ్రైనేజీ,తాగునీటి' సమస్యల...'పరిష్కారాని'కి..'ప్రథమ'...'ప్రాధాన్య'మిస్తా ➡'సీసీ రోడ్ల'...'నిర్మాణం'..'మరమ్మత్తుల'కు...'కృషి'..చేస్తా ➡పారిశుధ్య కార్మికుల...'వెతలు'...తీరుస్తా ➡మేజర్ గ్రామ పంచాయతీకి..'సర్పంచ్'నే...'కానీ'...'పదవి'నందించిన...'ప్రజల'కు.. ➡'సదా'..'సేవకు'రాలినే ➡ప్రజాసమస్యల...' పరిష్కారం'లో..'అలసత్వాన్ని'...'సహించ'ను...'నిర్లక్ష్యాన్ని'...'ఉపేక్షిం'చను-'నేతల'...'నమ్మకాన్ని'...'వమ్ము'.. చేయను ➡పల్లెవెలుగుతో...కోయిలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మెట్ల సరళ

**(పల్లెవెలుగు,కోయిలకుంట్ల) :** కోయిలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్వతోముఖాభివృద్ధే తన ధ్యేయమని సర్పంచ్‌గా విజయం సాధించిన మెట్ల సరళ చెప్పారు. సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచిన వెంటనే..స్థానిక సమస్యలపై దృష్టి సారించిన తాను..ఆ,యా సమస్యల పరిష్కారానికి ఓ చక్కటి ప్రణాళికను రూపొందించుకున్నట్లు తెలిపారు. పంచాయతీ పరిధిలో డ్రైనేజీ,తాగునీటి సమస్యలున్నాయని, వాటి పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యమిస్తూ...తగిన సత్వర చర్యలు తీసుకుంటానన్నారు. అంతే కాకుండా పంచాయతీ పరిధిలో పలుచోట్ల రహదారుల సమస్యలున్నాయని, అవసరమైన చోట కొత్తగా సీసీ రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులు చేపట్టేందుకు శ్రమిస్తానన్నారు. పంచాయతీ పరిధిలో విధులు నిర్వర్తిస్తోన్న పారిశుధ్య కార్మికులు ఎదుర్కొంటున్న వేతన సమస్యలు, పరికరాలు,సామాగ్రి కొరత,తదితర సమస్యలను అధికారులతో చర్చించి, వెంటనే పరిష్కరిస్తానని తాను హామీ ఇచ్చారు. తాను పదవి రీత్యా మేజర్ గ్రామ పంచాయతీకి సర్పంచ్‌నని, అయితే..తనను ఆ పదవిని అలంకరించేందుకు సహకరించి,తనను ఆదరించిన స్థానిక ప్రజలకు తాను నిరంతర సేవకురాలినేనని ఆమె స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం, ఉద్యోగులతో నిరంతరం అందుబాటులో ఉంటూ, ఆ,యా సమస్యల నిర్మూలనకు కృషి చేస్తానన్నారు. అయితే..ప్రజా సమస్యల పరిష్కారంలో ఎంతటి వారైనా..నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే ఉపేక్షించనని, అలసత్వాన్ని..అస్సలు సహించబోనని ఆమె హెచ్చరించారు. ఈ ఎన్నికల బరిలో నిలిచి,గెలిచేందుకు తగిన సహాయ, సహకారాలను అందజేసిన బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,ప్రముఖ పారిశ్రామికవేత్త జి.సి.ఆర్.సూర్యనారాయణరెడ్డి...లకు...తానెన్నటికీ రుణపడి ఉంటానని ఆమె చెప్పారు.



"...తాను...చదివింది...పదోతరగతే కావొచ్చు... అయితేనేం...స్థానికురాలిగా...ప్రజలెదుర్కొంటున్న సమస్యలపై.. చక్కటి అవగాహన తనకుంది...తనకు... రాజకీయాలన్నవి...పూర్తిగా... కొత్తే..కావొచ్చు...కానీ... రాజకీయాలను వేదికగా చేసుకుని, తద్వారా...అంది వచ్చిన పదవితో...ప్రజలకు అభివృద్ధి ఫలాలను...ఏ విధంగా... అందించాలనేది...తనకు...బహు బాగా..తెలుసు... మొన్ననిన్నటిదాకా... ఓ..సాధారణ గృహిణిగా... ఉన్న..తాను... అందలాన్ని...అందుకోవడం...అనూహ్యమే... కావొచ్చు... అయితేనేం...అంది వచ్చిన...అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని... తద్వారా...ప్రజా శ్రేయస్సుకు...ఎలా..పాటుపడవచ్చనే... విషయంలో... తనదైన..ఓ..చక్కటి..ప్రణాళిక.. తనకుంది...తానే..కోయిలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్...మెట్ల సరళ....దిగువ మధ్య తరగతి కుటుంబానికి చెందిన తన స్వస్థలం..అనంతపురం జిల్లా గుత్తి గ్రామం. ఓ స్కూల్‌లో సాధారణ క్లర్క్‌గా విధులు నిర్వర్తిస్తున్న తండ్రి గారాలపట్టీ అయిన..తనకు.. కోయిలకుంట్ల గ్రామంలో విద్యుత్ కార్యాలయంలో చిరు కాంట్రాక్టరైన...మెట్ల రమేష్‌తో వివాహమైంది..వారికి ఓ బాబు ఉన్నాడు...."




## పూరిజగన్నాథ మందిరాన్ని

### ప్రారంభించిన ఎంపీ టీ.జి వెంకటేష్, టి.జి భరత్





**పల్లెవెలుగు, కర్నూలు:** నగరంలోని వెంకటేష్ థియేటర్ ఆవరణంలోని భగీరథ కాంప్లెక్స్‌లో నూతనంగా నిర్మించిన పూరిజగన్నాథ మందిరం భవనాన్ని రాజ్యసభ సభ్యులు టి.జి వెంకటేష్, టి.డి.పి ఇంచార్జి టి.జి భరత్‌లు ప్రారంభించారు. అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఇస్కాన్ ఆద్వర్యంలో 2012 సంవత్సరం నుంచి కర్నూల్లో హరే కృష్ణ ఉత్సవాలు, రథయాత్రలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా టి.జి భరత్ తెలిపారు. ప్రజలకు ఆద్యాత్మికతను అందించేందుకు తమ వంతుగా ఎప్పుడూ కృషి చేస్తూనే ఉన్నామన్నారు. పూరిజగన్నాథ మందిరానికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. అనంతరం నిర్వాహకులు వైష్ణవ కృప దాస్ మాట్లాడుతూ నెలకు రూ. లక్ష రూపాయలు విలువ చేసే భవనాన్ని పూరిజగన్నాథ మంది రానికి ఎంపీ టి.జి వెంకటేష్ కుటుంబం ఉచితంగా ఇచ్చారని తెలిపారు. అంతేకాకుండా గతంలో మందిర నిర్మాణంలో భాగంగా రూ. 5లక్షలు విరాళం అందజేసినట్లు వివరించారు. తమకు అన్ని విధాలా సహకారం అందిస్తున్న టి.జి వెంకటేష్ కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ ఇస్కాన్ టెంపుల్ అధ్యక్షులు, తిరుపతి ఇస్కాన్ టెంపుల్ ఉపాధ్యక్షుడు రూపేశ్వర చేతన్ దాస్ ప్రభు, నరసరావు పేట ఇస్కాన్ టెంపుల్ ఉపాధ్యక్షులు చక్రధర్ గోవింద దాస్ ప్రభు, భక్తులు పాల్గొన్నారు. పూరిజగన్నాథ మందిరం ప్రారంభం అనంతరం హరినామ సంకీర్తనలు నిర్వహించారు.

## స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్ల పరిశీలన



**పల్లెవెలుగు, కర్నూలు:** కర్నూలు నగర పాలక సంస్థ ఎన్నికల్లో భాగంగా స్ట్రాంగ్ రూమ్, ఓట్ల లెక్కింపునకు అవసరమయే భవనాల కోసం నగర పాలక అధికా రులు అన్వేషిస్తున్నారు. ఈ మేరకు నగర పాలక కమిషనర్ డి.కె.బాలాజీ ఆధ్వర్యంలో డిఈ రవిప్రకాష్ నాయుడు, పట్టణ ప్రణాళిక డీసీపీ కోటయ్య, ఏసీపీ శ్రీనివాస చైతన్య, సర్వేయర్ నాగరాజు తో కలిసి గురువారం నగరంలోని పుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ మరియు డిగ్రీ కాలేజి, అలాగే సెయింట్ జోసెఫ్స్ కాలేజ్ లోని కొన్ని భవనాలను పరిశీలించారు. నగరంలోని పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల, అందుకు అవసరమైన బ్యాలెట్ బాక్సులకు సరిపోయి విధంగా వాటి వివరాల అనుగుణంగా ఎన్ని గదులు ఎన్నికల సామాగ్రికి అవసరమవుతున్నాయో కమిషనర్ అరా తీశారు. అలాగే స్ట్రాంగ్ రూమ్ వద్ద నిరంతర విద్యుత్ సరఫరా, భద్రత గురించి అధికారులు తెలుసుకున్నారు. అలాగే ఎన్నికల ఆర్వోల వారీగా ఓట్ల లెక్కింపునకు కావాల్సిన టేబుళ్లు, బారికేడ్లు, సిబ్బంది..వీరి సరిపడ పెద్దపాటి భవనాలను పట్టణ ప్రణాళిక అధికారులు కొలతలు వేసి పరిశీలించారు. అలాగే ఇప్పటికే రాయలసీమ విశ్వవిద్యాలయంలో గుర్తించిన భవనాలలో కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు ఎలా ఉంటుందోనని డిఈ రవిప్రకాష్ నాయుడు నమూనాగా ఏర్పాటు చేశారు. ఆ హాల్ ను గురువారం కమిషనర్ బాలాజీ పరిశీలించి పలు సూచనలు చేశారు. టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సియర్ రాజేష్, శబరిష్ ఉన్నారు.

**తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తనీయొద్దు**

అంతకుముందు వేసవి సమీపిస్తున్న తరుణంలో నగరంలో తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లును ముందస్తుగా చూసుకోవాలని నగర పాలక కమిషనర్ బాలాజీ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగర పాలక పరిధిలోని మునగాలపాడులో నగర పాలక తాగునీటి పంపింగ్ స్టేషన్, అలాగే అశోక్ నగర్ వాటర్ వర్క్స్ ప్రాంతాన్ని కమిషనర్ బాలాజీ తనిఖీ చేశారు. మరమ్మతులు గురైన మోటర్లను వెంటనే బాగు చేయించాలని...ప్రస్తుతం పనిచేస్తున్న మోటర్లతో పాటు ఒక మోటర్ ను అదనంగా ఉంచుకుని అత్యవసర పరిస్థితుల్లో దానిని వినియోగించుకునే విధంగా కార్యాచరణ చేసుకోవాలని డిఈ రవిప్రకాష్ నాయుడు, ఏఈ జనార్దన్ కు సూచించారు.

# పార్టీకి ద్రోహం చేసిన వారికి బుద్ధిచెప్పండి


### ➡కర్నూలు 46వ వార్డు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో...

### టి.డి.పి. కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు



**పల్లెవెలుగు కర్నూలు :** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించి ప్రస్తుతం పార్టీ ఫిరాయించి వై.సి.పి. తరుపున పోటీచేయుచున్న వారికి మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధిచెపాలనీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు 46వ వార్డు ప్రజలకు, ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం వారు కర్నూలు ముస్సిల్ కార్పోరేషన్ పరిధిలోని 46వ వార్డు నుండి తెలుగుదేశంపార్టీ తరుపున కార్పోరేటర్ పదవికి పోటీచేయుచున్న బి. సంజీవలక్ష్మి కి మద్దతుగా వార్డులో ఇంటింటికి వెళ్లి మద్దతును కోరుతూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో గత తెలుగుదేశం పార్టీ హయాంలో వేసిన సి.సి. రోడ్డు తప్ప వై.సి.పి. ప్రభుత్వం చేసింది శూన్యమనీ, గతంలో ఈ వార్డు నుండి తెలుగుదేశంపార్టీ గెలుపొందడం జరిగిందనీ, కార్పోరేటర్ తో పాటు మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని కూడా అనుభవించారనీ చివరకు పార్టీకి ద్రోహం చేసి తల్లిపాలు త్రాగి రొమ్ము గుద్దారనీ, అలాంటి వారికి ప్రస్తుతం వై.సి.పి. వారు పోటీచేసేందుకు అవకాశం ఇచ్చారనీ, పార్టీకి ద్రోహం చేసిన ఇలాంటి వారికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలనీ, అందుకు వార్డులోని ఓటర్మహాశయులందరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై ఓటుచేసి శ్రీమతి సంజీవలక్ష్మిని మంచి మెజార్టీతో గెలిపించాలనీ అయాన విజ్ఞప్తి చేశారు. అలాగే కర్నూలు నగరంలో అత్యధిక వార్డులలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను కార్పోరేటర్లుగా గెలిపించాలనీ, తెలుగుదేశం పార్టీ గెలిస్తే మేయర్ స్థానాన్ని అధిష్టించి కర్నూలు నగరాన్ని అన్నివిధాల అభివృద్ధి పర్చేందుకు కృషిచేస్తామనీ ఆయన పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పర్చాలంటే ఒక్క చంద్రబాబునాయుడుతోనే సాధ్యమౌతుందనీ, గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చంద్రమామునాయుడు కర్నూలు అబివృద్ధికి 800 కోట్ల మేరకు నిధులు కేటాయించి నగరంలో కాల్వలు, డ్రైనేజీ, పరిశుబ్రత వంటికి ఎంతో ప్రాధాన్యతనిచ్చి, నగరంలో త్రాగునీటి సమస్య లేకుండా చేశారనీ, అయితే ప్రస్తుతం ఇసుక, లిక్కర్, పేకాట మైనింగ్ వంటి మాఫియాలతో జేబులు నింపుకునే అవినీతి వై.యస్.ఆర్.సి.పి.జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ తరువున పోటీ చేయుచున్న అభ్యర్థులను గెలిపించుకొని రాష్ట్రంలో అరాచక పాలనకు బ్రేకువేసి చంద్రబాబునాయుడు కి సంఘీబావంగా నిలువాలనీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ డిష్ భాష, నర్సింహులు, రాజ్కుమార్, ప్రదీప్, తిరుపతి, శివశంకర్ మాజీ యం.పి.పి. లక్ష్మీదేవమ్మ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర, కొరకంచి రవికుమార్, టియస్యస్యఫ్ నాయకులు రామాంజనేయులు, పడాల సునీల్ మొదలగు వారు పాల్గొన్నారు.

## వేముల తిరుమలేష్ మృదేహం లభ్యం



**పల్లెవెలుగు ,కల్లూరు అర్బన్ :** కల్లూరు మండలం పరిధిలో ఉన్న లక్ష్మీపురం గ్రామంలో 01/02/2021 వ తేదీ కనపడకుండా పోయిన వేముల తిరుమలేష్ మృదేహం పెద్ద పాడు గ్రామ పరిసరప్రాంతాల్లో వక్కెరవాగు దగ్గర లభించింది. బాడీ పూర్తిగా కుల్లి పోవడం జరిగింది మృతుని బార్య ఫిర్యాదు మేరకు గురువారం రోజు కేసు ను మిస్సింగ్ కేసు నుండి 174 సీఆర్‌పిసి ( డెత్ కేసు నాట్ నౌన్ ) గా మార్చి అదే ప్రదేశంలో కర్నూల్ మెడికల్ కాలేజి ప్రొఫెసర్ తో శవ పరీక్ష జరిపించి. బాడీని వారి రక్త సంబధికులకు అప్పగించారు.మృతుని మృతదేహం వద్ద కొంత దూరంలో సగం పురుగుల మందు పురుగుల మందు డబ్బా ఉడడంతో ఈ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఉలిందకొండ ఎస్సై శరత్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## చల్లా భగీరథ రెడ్డికి ఎమ్మెల్సీ పదవి



**పల్లెవెలుగు, అవుకు :** కీ.శే చల్లా రామకృష్ణారెడ్డి తనయుడు చల్లా భగీరథ రెడ్డికి ఎమ్మెల్సీ పదవి కేటాయించిట్లు వైఎస్సార్సీపీ రాష్ట్ర సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి గురువారం ప్రకటించారు. ఈ ఏడాది జనవరి 1న ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి మృతి చెందిన విషయం తెలిసిందే! ఈ నేపథ్యంలో జనవరి 6న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చల్లా స్వగ్రామమైన ఆవుకు గ్రామానికి విచ్చేసి చల్లా కుటుంబాన్ని పరామర్శించారు. ఆ సమయంలోనే సీఎం జగన్ చల్లా కుమారుడు చల్లా భగీరథ రెడ్డికి చల్లా మృతితో ఖాళీ ఏర్పడిన ఎమ్మెల్సీ పదవిని కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. అనుకున్నట్లుగానే ఈ మేరకు సీఎం జగన్ ఆదేశాల మేరకు సజ్జల చల్లా భగీరథరెడ్డికి ఎమ్మెల్సీ పదవి కేటాయించినట్లు ప్రకటన వెలువడింది.

Editor , Publisher, Printer & Owner : **M. KRUPAVARAM,** Door NO. 46/788A, 1st Floor, Opp III Town Police Station, Budhawar Peta, Kurnool 518002, A.P.
Printed at : Narendra Printers, 64/156, Near Municipal Open Air Theatre, S.Nagappa Street, Kurnool - 518 001, *pallevelugu999@gmail.com*, Phone No: 08518 - 279555. Regd : RNI No. APTEL/2013/48484